క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

హైదరాబాద్

12-11-2026


వెల: రూ.5/-

పేజీలు: 10+10

సంపుటి:16

సంచిక:233

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి.. పేరు 'పీఆర్పీ'

పరివర్తన రాజనీతి పార్టీని ప్రకటించిన విజయసాయిరెడ్డి

కొత్త పార్టీ జెండాను ఆవిష్కరించిన విజయసాయి

ఏపీ రాజకీయాల్లోకి మరో కొత్త వేదిక



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో నూతన పార్టీ ఆవిర్భవించింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తన కొత్త రాజకీయ పార్టీని అధికారికంగా ప్రకటించారు.

మిగతా 2,లో



సాయి రెడ్డి పార్టీలో చేరికలు!

వైసీపీకి గుడ్ బై చెబుతున్న సీనియర్లు

రాయలసీమ ప్రాంతం నుంచి అధికం


ప్రెస్ మీట్ పెట్టి మరి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన అన్నపురెడ్డి

తెలంగాణలో వలంటీర్ వ్యవస్థ!

సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందించేందుకు

త్వరలో లక్ష మంది నియామకం

రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం



అందుకే సంక్షేమ పథకాల అమలను పర్యవేక్షించేందుకు శాశ్వత యంత్రాంగం అవసరమన్న ఉద్దేశంతోనే.. వాలంటీర్ వ్యవస్థను ప్రారంభించాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే జగన్మోహన్ రెడ్డి ఏపీలో వాలంటీర్ల వ్యవస్థను తెచ్చిన సంగతి తెలిసిందే. చంద్రబాబు సర్కార్ ఆ వ్యవస్థను నిలిపివేసింది.

- మిగతా 3వ పేజీలో

తెలంగాణ ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను ప్రారంభించనుందా? సంక్షేమ పథకాలను గడపగడపకు చేర్చేందుకు లక్ష మందితో నూతన వాలంటీర్ల వ్యవస్థను తీసుకురావడానికి కసరత్తు చేస్తోందా? రాష్ట్రవ్యాప్తంగా ఇప్పుడు దీనిపైనే చర్చ నడుస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పాలనను వికేంద్రీకరించి.. బూత్ స్థాయి యూనిట్ల ద్వారా పౌర సమస్యలను పరిష్కరించాలని భావిస్తున్న సీఎం ఆలోచనలు ఇప్పటివరకు ముందుకు కదల్లేదు. ఇప్పుడు పల్లెల్లో ప్రజాబలం పేరుతో పర్యటనలు ప్రారంభించాలనుకుంటున్నారు.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో



తుమ్మిడి కుంట చెరువు సిద్ధం!

పునరుద్ధరించిన హైడ్రా

రూ.1200 కోట్ల విలువైన భూమి పరిరక్షణ

మాదాపూర్, కొండాపూర్ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

చెరువుగట్టును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దిన వైనం

క్రైమ్ మిర్రర్, హైదరాబాద్: హైదరాబాదులో ఇప్పుడు హైడ్రా పేరు మరోసారి మార్మోగిపోతోంది. ఐటీ కారిడార్ లోని మాదాపూర్ శిల్పారామం ఎదురుగా ఉన్న చారిత్రక తుమ్మిడి కుంట చెరువుకు పూర్వ వైభవం వచ్చింది. దశాబ్దాలుగా సాగిన ఆక్రమణలు, కబ్జాల కారణంగా 14 ఎకరాలకు కూచించుకుపోయిన ఈ చెరువును.. హైడ్రా చేపట్టిన సమగ్ర పునరుద్ధరణ చర్యలతో తిరిగి తన పూర్వ

- మిగతా 2వ పేజీలో

తెలంగాణలో అధికారంలోకి వచ్చేది ఆ పార్టీ!

సంచలన సర్వేలో వెల్లడి

కారణాలతో విశ్లేషించిన పోల్ ట్రాకర్ సంస్థ



తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి మూడేళ్లు అవుతోంది. మరో రెండేళ్లలో అసెంబ్లీ ఎన్నికలు రానున్నాయి. ఈ నేపథ్యంలో అధికార కాంగ్రెస్ దూకుడు పెంచుతుంది. అదే సమయంలో విపక్షాలు పట్టు బిగించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. అయితే కాంగ్రెస్ గ్రాఫ్ పడిపోయిందన్న చర్చ ఒకవైపు నడుస్తుండగా.. గులాబీ పార్టీ ఆశించిన స్థాయిలో బలపడడం లేదన్న టాక్ కూడా ఉంది.

క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో: అదే సమయంలో బిజెపి సైతం అనుకున్న లక్ష్యానికి చేరువ కావడం లేదన్న ప్రచారం సాగుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో పోల్ ట్రాకర్ సంస్థ తన తాజా సర్వే రిపోర్ట్ ను విడుదల చేసింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలోకి

- మిగతా 2వ పేజీలో



వంగవీటి రాధా గెలుపు వెనుక ఆ ఇద్దరు!


కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ సహకరించినట్లు ఆరోపణలు

తెలుగు రాజకీయాల్లో ఇదే హాట్ టాపిక్

విజయవాడ మేయర్ గా జనసేన అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ భారీ మెజారిటీతో గెలిచారు. కూటమి అభ్యర్థిగా బరిలో దిగిన ఆయన ఏకపక్ష విజయం సాధించారు. అయితే ఆయన విజయం ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెడుతోంది. రాధాకృష్ణ గెలుపు కోసం వైసీపీలో ఉన్న ఆయన స్నేహితులు పని చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో అందరి దృష్టి ఇప్పుడు కొడాలి నాని, వల్లభనేని వంశీల పై పడింది.

మిగతా 2,లో

అమిత్ షా విశాఖ పర్యటన రద్దు



విశాఖపట్నంలో రేపు ప్రారంభం కానున్న సీఐఐ భాగస్వామ్య సదస్సు

అనివార్య కారణాలతో అమిత్ షా పర్యటన రద్దు

ముఖ్య అతిథిగా హాజరుకానున్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

విశాఖలో అంతర్జాతీయ సదస్సు!

నేటి నుంచి రెండు రోజులపాటు నిర్వహణ

ప్రపంచ నలుమూలల నుంచి పారిశ్రామిక దిగ్గజాల రాక

ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: అంతర్జాతీయ పెట్టుబడుల సమరానికి సాగరనగరం సిద్ధమయింది. ఏపీ పారిశ్రామిక ప్రగతిని సరికొత్త శిఖరాలకు చేర్చే ప్రతిష్టాత్మక 31వ సిఐఐ భాగస్వామ్య సదస్సు-2026 నిర్వహణకు నగరం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. ఈనెల 12 నుంచి రెండు రోజులపాటు రాష్ట్ర ప్రభుత్వం, కాన్ఫరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా ఈ మెగా గ్లోబల్ సమ్మిట్ ను నిర్వహిస్తున్నాయి.

ఓటర్ల జాబితా సవరణపై కేంద్ర ప్రభుత్వ తీరును ప్రశ్నించిన సీఎం

మైనారిటీల విద్య, ఉద్యోగాలకు కాంగ్రెస్ అండ..

4 శాతం రిజర్వేషన్లు కొనసాగిస్తాం: రేవంత్‌రెడ్డి

విద్యార్థుల ఉపకార వేతనాల విషయంలోనూ బీజేపీ రాజకీయాలు చేస్తోందని విమర్శ

యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వెల్లడి



హైదరాబాద్: విద్య, ఉపాధి రంగాల్లో మైనారిటీ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న నాలుగు శాతం రిజర్వేషన్లు వారి అభివృద్ధికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం

మిగతా 2,లో



తుమ్మిడి కుంట చెరువు సిద్ధం!

విస్తీర్ణమైన దాదాపు 30 ఎకరాల రూపంలోకి వచ్చింది. గతంలో తీవ్ర దుర్గంధం, మురుగునీటి ప్రవాహం, చెత్తాచెదారంతో కాలుష్య కాసారం గా మారిన తుమ్మిడి కుంటను అద్భుతమైన పర్యావరణ వేదికగా, ఆహ్లాదకర పర్యాటక కేంద్రంగా హైడ్రా తీర్చిదిద్దింది.. పునరుద్ధరించిన తుమ్మిడికుంటను నవంబర్ 11న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారికంగా ప్రారంభిస్తారు. నగర ప్రజలకు అంకితం చేయనున్నారు.

గత రెండేళ్లుగా..

గత రెండేళ్ల కిందట నుంచి తుమ్మిడి కుంట పునరుద్ధరణ పనులు మొదలయ్యాయి. 2024 ఆగస్టు 24న ఎన్ కన్వెన్షన్ సెంటర్ తో పాటు పరిసరాల్లో అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం కీలకమైన మలుపుగా నిలిచింది. ఈ సాహసోపేత చర్యలతో పాటు చెరువు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలోని ఇతర ఆక్రమణలను నిర్దాక్షిణ్యంగా తొలగించడం ద్వారా హైడ్రాయకంగా 16 ఎకరాల చెరువు భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. అత్యంత ఖరీదైన మాదాపూర్ ప్రాంతంలో ప్రస్తుత మార్కెట్ విలువ ప్రకారం దాదాపు రూ.1200 కోట్ల కు పైగా విలువైన ప్రజా ఆస్తులను కబ్జాదారుల భారీ నుంచి రక్షించినట్లు అయింది. అనంతరం చెరువులో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, భవన నిర్మాణ శిథిలాలు, పేరుకుపోయిన పూడికను దాదాపు 15 అడుగుల లోతు వరకు వందలాది లారీల ద్వారా తొలగించి.. చెరువు నీటి నిల్వ సామర్థ్యాన్ని..



భూగర్భ జలాల పునరుద్ధరణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచారు.

వర్షాకాలంలో ముంపు..

వాస్తవానికి ఏటా కొండాపూర్, మాదాపూర్ పరిసర ప్రాంతాల్లో వర్షాకాలంలో తీవ్ర ముంపు సమస్య ఉంది. ఇప్పుడు ఈ చెరువు పునరుద్ధరణతో శాశ్వత పరిష్కారం లభించింది. గతంలో వర్షపు నీరు సాఫీగా సాగక శిల్పారామం పరిసరాలు పూర్తిగా జలమయమయ్యే దుస్థితి ఉండేది. దీనికి చెక్ పెడుతూ మూడు కొత్త ఇన్ లెట్లు, ఒక అవుట్ లెట్ ను కూడా హైడ్రా పునర్నిర్మించింది. తద్వారా పరిసరాల నుంచి వచ్చే వరద నీరు నేరుగా తుమ్మిడి కుంటలోకి.. అక్కడి నుంచి దిగువన ఉన్న ముండ్ల కత్వ చెరువులోకి సహజ సిద్ధంగా ప్రవహించేలా ఏర్పాట్లు చేశారు. పరిసర హోస్టళ్లు, వాణిజ్య సంస్థల నుంచి ములుగు నీరు చెరువులోకి చేరకుండా 1200ఎఎ వ్యాసం కలిగిన ప్రత్యేక పైప్లైన్ ద్వారా డ్రైనేజీ ని మళ్లించారు. వ్యర్థ జలాలను శుద్ధి చేసేందుకు ఎస్ టి పి ని కూడా ప్రతిపాదించడంతో.. దిగువన ఉన్న మూసీ నదిపై కూడా కాలుష్యభారం గణనీయంగా తగ్గనుంది.

పర్యాటక ప్రాంతంగా..

మరోవైపు చెరువు గట్టును పర్యాటక కేంద్రంగా మార్చారు. దాదాపు 20 కోట్ల రూపాయల ఖర్చుతో వినోద, విశ్రాంతి కేంద్రంగా హైడ్రా అభివృద్ధి చేసింది. చెరువు చుట్టూ 1.25 కిలోమీటర్ల మేర అధునాతన వాకింగ్ ట్రాక్, పచ్చదనంతో కూడిన ల్యాండ్ స్కేపింగ్, కూర్చునేందుకు వీలుగా బెంచీలు, రెండు గెజిబోలు, ప్రత్యేక యోగా ప్లాట్ ఫామ్, అందమైన రోజు గార్డెన్ ను తీర్చిదిద్దారు. చెరువు పరిరక్షణ కోసం ఫుల్ ట్యాంక్ లెవెల్ వెంబడి శాశ్వత ప్రహరీ గోడతో పాటు రక్షణ ఫెన్సింగ్, ప్రవేశాన్ని నియంత్రించేందుకు రెండు ప్రధాన ద్వారాలను ఏర్పాటు చేశారు. హైడ్రా తొలిదశలో చేపట్టిన ఆరు కీలక చెరువుల పునరుద్ధరణ ప్రాజెక్టులు తుమ్మిడికుంట ఒకటి. ఇప్పటికే మూడు చెరువులను పునరుద్ధరించి సీఎం రేవంత్ చేతులమీదుగా ప్రారంభించారు కూడా. ఇప్పుడు తుమ్మిడి కుంట నాల్గవది..ఎ

వంగవీటి రాధా గెలుపు వెనుక

ఆ ఇద్దరు!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: విజయవాడ మేయర్ గా జనసేన అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ భారీ మెజారిటీతో గెలిచారు. కూటమి అభ్యర్థిగా బరిలో దిగిన ఆయన ఏకపక్ష విజయం సాధించారు. అయితే ఆయన విజయం ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చిచ్చు పెడుతోంది. రాధాకృష్ణ గెలుపు కోసం వైసీపీలో ఉన్న ఆయన స్నేహితులు పని చేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. దీంతో అందరి దృష్టి ఇప్పుడు కొడాలి నాని, వల్లభనేని వంశీల పై పడింది. వైసీపీలో ఉంటూ.. తమ స్నేహితుడిని గెలిపించేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలు వారిని ఇప్పుడు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విజయవాడకు చెందిన వైసీపీ సీనియర్ నాయకుడు అన్నపురెడ్డి విజయ భాస్కర్ రెడ్డి దీనిపైనే ఆరోపణలు చేశారు. వైసీపీకి రాజీనామా చేసిన క్రమంలో బాంబు పేల్చారు.

మంచి స్నేహితులు..

వంగవీటి రాధాకృష్ణతో కొడాలి నానికి, వల్లభనేని వంశీ మోహన్ కు మంచి స్నేహం ఉండేది. 2019 ఎన్నికలకు ముందు వంగవీటి రాధాకృష్ణ వైసీపీకి గుడ్ బై చెప్పారు. ఆ సమయంలో కొడాలి నాని ఆ పార్టీలో యాక్టివ్ గా ఉండేవారు. అదే సమయంలో వల్లభనేని వంశీ మోహన్ టిడిపిలో కొనసాగి ఆ పార్టీ అభ్యర్థిగా గెలిచారు. అలా గెలిచిన కొద్ది రోజులకే వైసీపీలోకి ఫిరాయించారు. కానీ వంగవీటి రాధాకృష్ణ మాత్రం టిడిపిలో కొనసాగుతూ వచ్చారు. ఈ క్రమంలో ఆయనను వైసీపీలో చేర్పించేందుకు వల్లభనేని వంశీతోపాటు కొడాలి నాని చేయని ప్రయత్నం అంటూ లేదు. రాధాకృష్ణ విషయంలో ఎంత వివాదాలకు ప్రయత్నించిన ఆయన మాత్రం సంయమనం పాటిస్తూ టిడిఎ లోనే కొనసాగారు. తాము రాధాకృష్ణ స్నేహితులం అని.. టిడిపిలో ఒక రకమైన గందరగోళం సృష్టించేందుకు వారి చేయని ప్రయత్నం అంటూ లేదు.

లోపయికారీగా సాయం..

2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దారుణంగా ఓడిపోయింది. కొడాలి నానితో పాటు వల్లభనేని వంశీ మోహన్ కు దారుణ పరాజయం ఎదురైంది. రాజకీయంగా ఇబ్బందికర పరిస్థితులను వారు ఎదుర్కొన్నారు. అయితే పక్కా రాజకీయ వ్యూహంతో మున్సిపల్ ఎన్నికలకు ముందు టిడిపి నుంచి జనసేనలో చేరారు వంగవీటి రాధాకృష్ణ. జనసేనకు విజయవాడ మేయర్ పదవి ఇవ్వడంతో చంద్రబాబు సూచనతోనే అది జరిగింది. అయితే విజయవాడ మేయర్ గా పోటీ చేసిన వంగవీటి రాధాకృష్ణకు వల్లభనేని వంశీ మోహన్, కొడాలి నాని సహకరించినట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని వైసిపి నేత ఒకరు బయటపెట్టారు. ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్ లో దీనిపైనే పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది.

విశాఖలో అంతర్జాతీయ సదస్సు!

(మొదటి పేజీ తరువాయి)

నావిగేటింగ్ చేంజ్, టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ ట్రేడ్ అనే ప్రధాన ఇతివృత్తంతో జరగనున్న ఈ సదస్సు ద్వారా.. రాష్ట్రానికి వేల కోట్ల రూపాయల దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు సీఎం చంద్రబాబు నేతృత్వంలో అధికార యంత్రాంగం పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తోంది.

భారీగా దేశ, విదేశ ప్రతినిధులు..: విశాఖలో జరుగుతున్న ఈ అంతర్జాతీయ వేదికకు ప్రపంచ నలుమూలల నుంచి వాణిజ్య దిగ్గజాలు తరలివస్తున్నాయి. దాదాపు 59 దేశాలకు చెందిన ప్రతినిధులు, 15 మంది విదేశీ మంత్రులు, 350 మందికి పైగా అంతర్జాతీయ ప్రతినిధులు, 900 మంది అగ్రశ్రేణి భారతీయ పారిశ్రామికవేత్తలు ఈ సదస్సులో పాల్గొనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానమే అజెండాగా.. గ్రీన్ ఎనర్జీ, సెమీ కండక్టర్లు, ఐటీ, కృత్రిమ మేధా, ఫార్మా రంగాల్లో కీలకమైన ఎంఓయూలు కుదరనున్నాయి. లక్షమంది యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించే లక్ష్యంతో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూ కేటాయింపులు, అనుమతుల ప్రక్రియను పూర్తి చేసేందుకు ఏపీఐఐసి పక్కా రోడ్డు మ్యాప్ ను సిద్ధం చేసింది.

అత్యున్నత అతిథ్యం..: ఈ సదస్సుకు సంబంధించి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. దేశ విదేశాల నుంచి విచ్చేసి అత్యున్నత స్థాయి వీఐపీలకు అత్యుత్తమ ఆతిథ్యం,, ప్రోటోకాల్, పటిష్ట సెక్యూరిటీ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, స్టార్ హోటల్ లో వసతి ఏర్పాట్లను అధికారులు సమన్వయం చేస్తున్నారు. ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్ లో భారత ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, కేంద్ర వాణిజ్య శాఖామంత్రి పియూష్ గోయల్, సీఎం చంద్రబాబు తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, అంతర్జాతీయ కార్పొరేట్ దిగ్గజాలు రానున్నారు.

ఇదో గేమ్ చేంజర్ గా..: ఈ సదస్సు ఏపీ అభివృద్ధికి గేమ్ చేంజర్ గా నిలుస్తుంది అని భావిస్తున్నారు. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ డిస్టినేషన్ గా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ఈ సదస్సును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంది.



ఏపీలో కొత్త పార్టీని ప్రకటించిన

విజయసాయిరెడ్డి.. పేరు 'పీఆర్పీ'

పార్టీ పేరు 'పరివర్తన రాజనీతి పార్టీ' (పీఆర్పీ) అని ఆయన వెల్లడించారు. విజయవాడలో నిర్వహించిన సభలో వేదపండితుల ఆశీర్వచనాల నడుమ ఆయన పార్టీ పేరును ప్రకటించి, పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెండాను కాషాయ, తెలుపు రంగులతో రూపొందించారు. జెండా మధ్యలో ధర్మచక్రం గుర్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన మద్దతుదారులు, అభిమానులతో విజయసాయిరెడ్డి 'పీఆర్పీ' అంటూ నినాదాలు చేయించారు. సభకు వచ్చిన కార్యకర్తలు 'జై శ్రీరామ్', 'విజయసాయిరెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా అభిమానులు ఆయనను భారీ గజమాలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలో ప్రస్తుతం స్పష్టమైన రాజకీయ శూన్యత ఉందని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. అధికారంలో ఉన్న టీడీపీ, ప్రతిపక్ష వైఎస్సార్సీపీ రెండింటి తీరుతో ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, ఈ నేపథ్యంలో ప్రజలకు బలమైన ప్రత్యామ్నాయం అవసరమని భావించి కొత్త పార్టీని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. రెండు పార్టీలు, రెండు కుటుంబాల రాజకీయ ఆధిపత్యానికి ముగింపు పలకడమే తమ ప్రధాన లక్ష్యమని చెప్పారు. దేశభక్తి, ప్రజా సంక్షేమం, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల పరిరక్షణే ధ్యేయంగా తమ పార్టీ పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీని కేవలం రెండు కుటుంబాలు మాత్రమే పాలించాలా? అని ఆయన ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఒకప్పుడు వైసీపీ కీలక నేతగా పనిచేసిన విజయసాయిరెడ్డి, ఇప్పుడు సొంతంగా పార్టీని స్థాపించి ప్రత్యక్ష రాజకీయాల్లో సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించారు.

సాయి రెడ్డి పార్టీలో చేరికలు!

(మొదటి పేజీ తరువాయి)

క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో: స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పరాజయం ఎదురయింది. దాని నుంచి బయటపడక ముందే ఆ పార్టీకి పెద్ద ఎత్తున నేతలు గుడ్ బై చెబుతున్నారు. అనూహ్యంగా విజయసాయిరెడ్డి కొత్త పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటిస్తున్నారు. వైసీపీ సీనియర్ నేత అన్నపురెడ్డి విజయభాస్కర్ రెడ్డి అయితే ఏకంగా ప్రెస్ మీట్ పెట్టి.. మెడలో ఉన్న వైసీపీ కండువా తీసి.. పార్టీకి గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించారు. త్వరలో విజయసాయిరెడ్డి స్థాపించనున్న నూతన రాజకీయ పార్టీలు చేరుతున్నట్లు చెప్పారు. అయితే ఒక్క అన్నపురెడ్డి మాత్రమే కాదు.. వైసిపి నుంచి చాలామంది సీనియర్లు విజయసాయిరెడ్డి పార్టీలో చేరబోతున్నట్లు తెలుస్తోంది.

జగన్ పై సంచలన వ్యాఖ్యలు..

అన్నపురెడ్డి భాస్కర్ రెడ్డి పార్టీ నుంచి బయటకు వెళ్తూ.. జగన్మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనేది అసలు ఒక రాజకీయ పార్టీ కాదని.. అందులో ఎవరికీ కనీస సభ్యత్వాలు కూడా ఉండవని ఎద్దేవా చేశారు. పార్టీలో నియామకాలకు సంబంధించి నేతల సంతకాలు కూడా ఉండవని.. లెటర్ ప్యాడ్స్ పై నామమాత్రపు పదవులు పంచుతారని మండిపడ్డారు. రక్తం ధారపోసి జండా మోసిన నిజమైన నాయకులకు, అట్టడుగు స్థాయి కార్యకర్తలకు పార్టీలో ఎలాంటి గుర్తింపు, గౌరవం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని జగన్ చేజేతులా బొమ్మ చేసుకున్నారని.. ఆనాడు జగన్ వల్ల అధికారం, వ్యాపార ప్రయోజనాలు పొందిన బడా నేతలు ఇప్పుడు పార్టీలో కనిపించడం లేదని విమర్శించారు.

బాంబు పేల్చిన వైనం..

ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కీలక నేతలు కూటమి అభ్యర్థులతో ఒప్పందాలు చేసుకున్న విషయాన్ని అన్నపురెడ్డి బయటపెట్టారు. విజయవాడ కార్పొరేషన్ లో మేయర్గా కూటమి అభ్యర్థి వంగవీటి రాధాకృష్ణ గెలవడం వెనుక వైసీపీ నేతల ప్రత్యక్ష సహకారం ఉందని బాంబు పేల్చారు. గుంటూరులో కూడా ఇదే తంతు నడిచింది. వైసీపీలోని నాయకులు కూటమిలోని తమ మిత్రుల విజయం కోసం తెరవెనుక కృషి చేశారన్న విషయాన్ని అన్నపురెడ్డి బయట పెట్టేసారు. స్వయంగా పార్టీలోని పెద్దలే ప్రత్యర్థులకు సహకరిస్తున్నప్పుడు.. సామాన్య కార్యకర్తలు బలి పశువులు కావడం పై ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ఉన్నంతవరకు జగన్ అధికారంలోకి రాలేదని తేల్చి చెప్పారు. ప్రజల కోసం తాను విజయసాయిరెడ్డి పెట్టబోయే కొత్త పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించారు.

నేతలు ఒక్కొక్కరుగా..

మొన్న మధ్యన ఓ ఇద్దరు నేతలు విజయసాయిరెడ్డి పార్టీలో చేరబోతున్నట్లు ప్రకటించారు. ఇప్పుడు ఏకంగా వైసీపీలో ఒక సీనియర్ నేత పార్టీలో చేరబోతున్నట్లు బాహాటంగా ప్రకటించారు. అయితే ఈయన ఒక్కరే కాదు రాయలసీమ ప్రాంతంలో చాలామంది నేతలు విజయసాయిరెడ్డి పార్టీ వైపు చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది. విజయసాయిరెడ్డి సైతం వైసీపీలో ఉన్న అసంతృప్త నేతలను తమ వైపునకు తిప్పుకునేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయిన వైసిపి తీరు చూసి చాలామంది సీనియర్లు ఆవేదనతో ఉన్నారు. ఆ పార్టీకి భవిష్యత్తు లేదనుకున్న వారు ప్రత్యామ్నాయ మార్గాలు చూసుకుంటున్నారు. ఈ తరుణంలో ఎక్కువమంది విజయసాయిరెడ్డి పార్టీ వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది.

అమిత్ షా విశాఖ పర్యటన రద్దు

విశాఖపట్నం వేదికగా గురువారం ప్రారంభం కానున్న ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు కావడం లేదు. అనివార్య కారణాల వల్ల ఆయన విశాఖ పర్యటన రద్దయినట్లు కేంద్ర హోంశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి కూడా సమాచారం అందించింది. దీంతో అమిత్ షా స్థానంలో కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. విశాఖలోని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నవంబర్ 12, 13 తేదీల్లో రెండు రోజుల పాటు ఈ భాగస్వామ్య సదస్సు నిర్వహించనున్నారు. సీఐఐ, కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వ శాఖ పరిధిలోని డీపీఐఐటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ భారీ ఈవెంట్‌ను ఏర్పాటు చేశాయి. 'నావిగేటింగ్ న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్' అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సదస్సు జరుగుతోంది. దీనికి దాదాపు 58 దేశాల నుంచి దౌత్యవేత్తలు, అంతర్జాతీయ పారిశ్రామిక ప్రముఖులు హాజరవుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సదస్సుకు కో-చైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. షెడ్యూల్ ప్రకారం నవంబర్ 13న జరిగే ముగింపు సమావేశానికి భారత ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.

ఓటర్ల జాబితా సవరణపై కేంద్ర ప్రభుత్వ తీరును ప్రశ్నించిన సీఎం

అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని బంజారాభవన్‌లో నిర్వహించిన జాతీయ విద్యా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు.ఓటర్ల జాబితాపై కేంద్రాన్ని ప్రశ్నిస్తూ.. ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ (సర్) ప్రక్రియను ప్రస్తావిస్తూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. ఈ విధానం ద్వారా మైనారిటీలు, దళితులు, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజల ఓటు హక్కుకు ఇబ్బందులు కలిగే పరిస్థితి ఏర్పడుతోందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని, దానిని దూరం చేసే ప్రయత్నాలు జరగకూడదని అన్నారు. మైనారిటీలకు ప్రస్తుతం అమలవుతున్న నాలుగు శాతం రిజర్వేషన్లను రద్దు చేయాలని బీజేపీ నాయకులు కోరుతుండటాన్ని ప్రస్తావించారు. గుజరాత్‌లో ఇదే విధానాన్ని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు.



ఆజాద్ సేవలను గుర్తు చేస్తూ..

దేశ విద్యారంగం అభివృద్ధిలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ చేసిన కృషిని ముఖ్యమంత్రి కొనియాడారు. ఉన్నత విద్యను బలోపేతం చేయడంతోపాటు విశ్వవిద్యాలయాలు, ఐఐటీల ఏర్పాటుకు ఆయన వేసిన పునాదులు ఎంతో కీలకమని పేర్కొన్నారు. వాటి ఫలితంగానే నేడు భారతీయులు అంతర్జాతీయ స్థాయిలో వివిధ రంగాల్లో తమ ప్రతిభను చాటుకుంటున్నారని వివరించారు. మైనారిటీ విద్యార్థులకు అందించే స్కాలర్‌షిప్‌ల అంశంలోనూ బీజేపీ రాజకీయ వైఖరిని ప్రదర్శిస్తోందని విమర్శించారు.

యువతకు నైపుణ్య శిక్షణే లక్ష్యం..

రాష్ట్రంలో విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు యువతకు ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడంపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా (ఏటీసీ) అభివృద్ధి చేసినట్లు గుర్తుచేశారు. మైనారిటీ వర్గాల్లోనూ అనేక మంది ప్రతిభావంతులైన యువత ఉన్నారని, వారికి తగిన శిక్షణ అందిస్తే మెరుగైన అవకాశాలు పొందగలరని చెప్పారు. యువతలో వృత్తి నైపుణ్యాలను పెంపొందించాలనే లక్ష్యంతోనే స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

కాంగ్రెస్ లక్ష్యం మోదీ ప్రభుత్వమే..

కాంగ్రెస్, బీజేపీ మధ్య అంతర్గత అవగాహన ఉందంటూ బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపైనా సీఎం స్పందించారు. ప్రధాని మోదీ ఎదుట తలవంచిన నేతలు ఎవరో ప్రజలకు తెలుసని వ్యాఖ్యానించారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వాన్ని అధికారానికి దూరం చేయడమే కాంగ్రెస్ పార్టీ రాజకీయ లక్ష్యమని పునరుద్ఘాటించారు. మైనారిటీలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దేనని పేర్కొంటూ, వారి అభ్యున్నతికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు.

తెలంగాణలో అధికారంలోకి వచ్చేది ఆ పార్టీ!

(మొదటి పేజీ తరువాయి)

వస్తుందని అంశాన్ని ఈ సర్వేలో అంచనా వేసింది.

మరోసారి కాంగ్రెస్..

ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ మరోసారి అధికారాన్ని నిలబెట్టుకుంటుందని పోల్ ట్రాకర్ అంచనా వేస్తోంది. అసెంబ్లీలో 119 సీట్లకు గాను కాంగ్రెస్ పార్టీ 68 సీట్లు గెలుచుకొని మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని తెలిపింది. గులాబీ పార్టీ 31 సీట్లకు పరిమితం అవుతుందని తెలిపింది. భారతీయ జనతా పార్టీకి 12 సీట్లు, ఎంఐఎం కు 7 సీట్లు వస్తాయని తన సర్వే నివేదికలో తెలిపింది. ఈ ఫలితాల వెనుక కారణాలు కూడా పోల్ ట్రాకర్ సంస్థ వెల్లడించింది.

కారణాలు అవే..

తెలంగాణలోని గ్రామీణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇల్లు, ఇతర సంక్షేమ పథకాలు బాగా పనిచేస్తున్నట్లు ఈ సర్వేలో తేలింది. ముఖ్యంగా అల్పాదాయ కుటుంబాలు, పేద కుటుంబాలకు ఇవి అండగా ఉన్నట్లు గుర్తించింది.




హైదరాబాద్ నగరంలో చెరువుల రక్షణకు హైడ్రా తీసుకుంటున్న చర్యలు, మహిళలకు ఉచిత బస్సు పథకం, తెలంగాణ రైజింగ్ కార్యక్రమాలు ప్రభుత్వ ఇమేజ్ పెంచినట్లు చెబుతోంది. అలాగే గులాబీ పార్టీ విషయానికి వస్తే కేసీఆర్ ప్రజలకు దూరంగా ఉండిపోవడం ఓటర్లలో అసంతృప్తిని పెంచుతున్నట్లు విశ్లేషించింది. దీనివల్ల ఓటర్లలో టిఆర్ఎస్ గతంలోల దూసుకుపోవడం లేదని తెలిపింది.

తెలంగాణలో వలంటీర్ వ్యవస్థ!

ఇప్పుడు అదే వ్యవస్థను రేవంత్ సర్కార్ ప్రారంభించిన ఉండడం మాత్రం తీవ్ర చర్చకు దారితీస్తోంది.

దళారుల ప్రమేయం లేకుండా..

తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాల పంపిణీలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయాలన్నది ప్రభుత్వ ఆలోచనగా కనిపిస్తోంది. గ్రామాల్లో పింఛన్లు, ఇందిరమ్మ ఇల్లు వంటి ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై నిరంతరం నిఘా ఉండనుంది. ప్రజల నుంచి నేరుగా గ్రీవెన్సను స్వీకరించి సచివాలయం వరకు తీసుకెళ్లి అనుసంధాన కర్తలుగా వీరు పని చేయగలరు. చదువుకున్న వేలాదిమంది గ్రామీణ యువతకు గౌరవ వేతనంతో కూడిన ఒక



నియామక వేదిక లభిస్తుంది. ప్రభుత్వానికి, సామాన్య ప్రజలకు మధ్య ఉండే కమ్యూనికేషన్ గ్యాప్ ను తొలగించి, పాలనను పారదర్శకంగా మార్చేందుకు ఆధునిక తరహా సర్వీస్ వాలంటీర్ల కాన్సెప్ట్ ఒక మంచి ఆలోచనగా కనిపిస్తోంది.

ఆ అపవాదు..


అయితే ఏపీలో వైసీపీ హయాంలో అమలైన ఈ వలంటీర్ వ్యవస్థ తోనే జగన్ కుప్పకూలిపోయారన్న అందోళన ఉంది. అధికార పార్టీ పైవేటు సైన్యంగా మారి ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుగా పరిణమించింది. ఆ చేదు అనుభవాన్ని ఎవరు మర్చిపోలేదు. వాలంటీర్లు ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి.. రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఓటు బ్యాంకు ను నియంత్రించడం, పథకాల లబ్ధిదారులను బెదిరించిన వంటి దుర్వినియోగానికి పాల్పడ్డారు అన్న ఆరోపణలు వచ్చాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో కూడా ఆ వ్యవస్థను ప్రారంభిస్తే.. వారు ప్రభుత్వ సేవలు కంటే ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్గా మారిపోతారు అన్న భయం విపక్షాల్లో ఉంది.



రంగారెడ్డి జిల్లా ఫ్యూచర్ సిటీ కమిషనరేట్ లో కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

గ్రంథాలయాల ఏర్పాటు విద్యార్థులకు తోడ్పాటు ఒంటేరు నరసింహారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) గ్రంథాలయాల ఏర్పాటు విద్యార్థుల విద్యాభివృద్ధికి వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడుతుందని ఒంటేరు నరసింహారెడ్డి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ సర్కిల్ జిల్లెలగూడ 59వ డివిజన్ జిల్లెలగూడలో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ ప్రారంభోత్సవంలో లైబ్రరీ సెక్రటరీ తో పాల్గొన్న ఫెడరేషన్ సెక్రటరీ, డివిజన్ బీజేపీ నాయకులు వంటేరు నర్సింహ్మా రెడ్డి, బీజేపీ నాయకులు, ఓల్డ్ గాయత్రి నగర్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వంటేరు నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ 2023లో గాయత్రి నగర్ లో గ్రంథాలయం నిర్మించుకుంటే బాగుంటదనే ఉద్దేశంతో కాలనీ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి, గాయత్రి నగర్ లో మూడు వైపులా రోడ్డుతో ఉన్న 550 గజాల కమ్యూనిటీ స్థలంలో బాగుంటదని భావించి అ రోజు కాలనీ అసోసియేషన్తో అప్పటి గ్రంథాలయ చైర్మన్ పాండురంగారెడ్డి కి వివరించి సుమారు ఏడు కోట్ల ప్రాపర్టీ గ్రంథాలయ సంస్థకు అప్పగిస్తామని, ఆ స్థలంలో గ్రంథాలయం నిర్మించమని తెలుపగా 2023 నవంబర్లో అప్పటి ప్రభుత్వంతో శంకుస్థాపన జరిపి భారీ బడ్జెట్ తో నిర్మాణ పనులు కొంతమేర ప్రారంభించిన తర్వాత బడ్జెట్ తగ్గడంతో పని ఆగిపోవడం జరిగిందనీ, అప్పటి గ్రంథాలయ సెక్రటరీ మనోజ్ తో సంప్రదించి, సలహాలు సూచనలతో ముందుకు సాగి, మారిన కొత్త ప్రభుత్వం, అధికారులు, నాయకులను, పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మరియు రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి లను సంప్రదించగా మంజూరైన నిధులతో పనులు పూర్తి చేయడం జరిగిందని, నేడు గ్రంథాలయం ప్రారంభోత్సవం జరిపినందుకు అన్ని కాలనీల తరఫున ఇక్కడ చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులు తరఫున చైర్మన్, ఎంపీ, ఎమ్మెల్యే, గ్రంథాలయ సెక్రటరీ రాణి, మనోజ్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తు రానున్న రోజుల్లో భావితరాల విద్యార్థుల అవసరాల దృశ్య మరిన్ని వసతులు కల్పించాలని వంటేరు నర్సింహ్మా రెడ్డి కోరడమైనది.



నీటి ఎద్దడి పొంచి ఉంది.. యాసంగి వరి సాగుకు స్వస్తి పలకండి !

వ్యవసాయాధికారి పద్మజ

మునుగోడు క్రైమ్ మిర్రర్ : మునుగోడు మండలములోని కొరటికల్ గ్రామములో సాగు భూమి సంరక్షణ అభియాన్ మరియు పంట మార్పిడి విధానంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. సర్పంచ్ అద్దంకి రామలింగయ్య,ఉప సర్పంచ్ మందుల అంజయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి టి వెంకటేష్ పాల్గొని మాట్లాడారు.. యాసంగిలో వరి పంట సాగు చేయవద్దు. దానికి బదులుగా నీటి వసతి ఉన్నట్లయితే రైతులు ఆరుతడి పంటలు సెనగలు, మినుములు, పెసర్లు, జొన్నలు, వేరుశెనగ సాగు చేసుకోవాలని అవగాహన కల్పించడం జరిగినది .వ్యవసాయాధికారి పద్మజ మాట్లాడుతూ ఎల్నినో ప్రభావం వలన వర్షాభావ పరిస్థితులు ఏర్పడి భూమిలో నీటి నిల్వలు తగ్గిపోయాయి. దీనివలన ముందు ముందు తాగు నీటికి కూడా ఇబ్బందులు ఏర్పడే పరిస్థితులు ఉన్నాయి.రైతులు ఎట్టి పరిస్థితుల్లో కూడా వరి పంటను వేయవద్దని, ఆ తరువాత దానివల్ల వచ్చే పరిణామాలకు ఇబ్బంది పడవద్దని తెలిపారు.సేంద్రియ పద్ధతిలో పంటలను పండించుకోవడం వలన భూమిలో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుందని, సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించడం వలన ఈ వర్షాభావ పరిస్థితుల్ని తట్టుకునే పరిస్థితి పంటలకు కలుగుతుందని, ఎక్కువగా ఎరువులు, పురుగు మందులు వాడకుండా రైతులందరూ కూడా జీవన ఎరువులను వాడుతూ సహజ పద్ధతిలో వ్యవసాయాన్ని చేయాలని, రైతులు తమ పొలాలలో ఫామ్ పాండ్స్ అంటే పొలాలలో చిన్న కుంటలు, కందకాలు తవ్వుకోవాలని, ఇంకుడు గుంతలు తీసుకోవాలని, పొలాల గట్ల వెంబడి చెట్లను పెంచాలని తెలిపారు.

క్రైమ్ మిర్రర్
తెలంగాణ
గురువారం
12-11-2026
3

ఎర్రవల్లి గ్రామాల పరిరక్షణకు రాజకీయాలకు అతీతంగా కదలాలి

ప్యాకేజీలు వద్దు.. మా భూములు, మా ఊళ్లు మాకే కావాలి: చీమర్ల అర్జున్ రెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: చారకొండ మండలం ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా గ్రామాల ఉనికిని, రైతుల సాగుభూములను కాపాడేందుకు కల్వకుర్తి నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పార్టీలకు అతీతంగా ఏకతాటిపైకి వచ్చి ఉద్యమించాలని చీమర్ల అర్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్రామాలు ముంపునకు గురయ్యే పరిస్థితిపై ప్రభుత్వం, అధికారుల వైఖరిని ఆయన ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ భూములు, గ్రామాలు ముంపునకు గురికాకూడదని స్థానిక ప్రజలు అందోళన వ్యక్తం చేస్తుంటే అధికారులు పరిహార ప్యాకేజీల గురించి చర్చించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రైతులకు భూమి కేవలం ఆస్తి మాత్రమే కాదని, అది వారి జీవితకాల కష్టం, పూర్వీకుల వారసత్వం, భవిష్యత్తుకు ఆధారమని పేర్కొన్నారు. ఎన్ని ప్యాకేజీలు ఇచ్చినా గ్రామాల చరిత్రను, ప్రజలకు ఊళ్లతో ఉన్న అనుబంధాన్ని భర్తీ చేయలేరన్నారు.అభివృద్ధికి, ప్రాజెక్టుల నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదని, అయితే అభివృద్ధి పేరుతో గ్రామాలు, సారవంతమైన సాగుభూములు కనుమరుగయ్యే పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. నీటిని తరలించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నప్పుడు పంటలు పండే భూములను ముంపునకు గురిచేసే మార్గాలను ఎంచుకోవాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. ముందుగా ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి, స్థానిక ప్రజల అభిప్రాయాలకు ప్రభుత్వం గౌరవం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టులు ప్రజల సంక్షేమం కోసమే ఉండాలని, ప్రాజెక్టుల కోసం ప్రజలు తమ గ్రామాలను, భూములను వదులుకోవాల్సిన పరిస్థితి రాకూడదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాను ఈ ప్రాంత బిడ్డనని చెబుతున్న నేపథ్యంలో ఇక్కడి ప్రజల ఆవేదనను, అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి ఎర్రవల్లి, ఎర్రవల్లి తండా గ్రామాలను, నియోజకవర్గ రైతుల భూములను కాపాడేందుకు చొరవ తీసుకోవాలని కోరారు. బాధిత గ్రామాల ప్రజలకు అండగా నిలిచి, వారి హక్కుల పరిరక్షణ కోసం పోరాటంలో ముందుండాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఈ సమస్యపై స్పష్టమైన ప్రకటన చేయడంతోపాటు గ్రామాల ఉనికిని కాపాడేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. తమ పోరాటం పరిహార ప్యాకేజీల కోసం కాదని, తమ భూములు, తమ ఊళ్లు, తమ ఉనికి కోసం మాత్రమేనని చీమర్ల అర్జున్ రెడ్డి స్పష్టం చేశారు.

సంజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు చిరుతిళ్ల పంపిణీ...



క్రైమ్ మిర్రర్ సిద్దిక్‌నగర్: పాఠశాలను దత్తత తీసుకున్న క్యూ-టెల్లీ యాంబిషియస్ ఫ్యూచర్స్ సంస్థ వ్యవస్థాపకులు శ్రీ సంజయ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సిద్దిక్‌నగర్ ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు చిరుతిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమంత్ రెడ్డి, వారి బృందం పాల్గొని విద్యార్థులకు చిరుతిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హనుమంత్ రెడ్డి, వారి బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సంజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ప్రధ్యాయురాలు: బలమణిఉపాధ్యాయులు రంగనాధం, రవీందర్, సక్కుబాయి,మాధవి, రజని,ఐ. మాధవి, రేణుక,ప్రతిభ, విశాలి,అఖిల్, ప్రసన్న,మంజుల, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
GHMC, HMDA, DTCP, TS-bpass, Layout, Building Permissions
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
4 గురువారం 12-11-2026

ముద్వీన్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం ముద్వీన్ గ్రామంలో స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ సంఘసేవకులు, ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము ముఖ్య అతిథులుగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. క్రీడలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడమే కాకుండా క్రమశిక్షణ, ఐక్యత, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వాన్ని అలవర్చుతాయని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహించడం ద్వారా యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభ వెలుగులోకి వస్తుందని అన్నారు. గ్రామ సర్పంచ్ సంధ్య వెంకటేష్ మాట్లాడుతూ.. గ్రామంలో యువత క్రీడల పట్ల ఆసక్తి చూపుతూ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. యువతను ప్రోత్సహించేందుకు గ్రామస్థాయిలో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు..ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వినోద్ రామన్న, మిత్రమండలి సభ్యులు శ్రీను నాయక్, భాస్కర్, భుజంగం, గ్రామ నాయకులు, క్రీడాకారులు, గ్రామ పెద్దలు, యువత పాల్గొన్నారు. టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన గ్రామ ప్రజలు, యువకులు, స్థానిక నాయకులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీల్లో స్థానిక జట్లు పాల్గొంటున్నాయి.





నిరుపేద కుటుంబాల ఇంటి నిర్మాణానికి ఉప్పల వెంకటేష్ సాయం

మూడు ఇళ్ల నిర్మాణాలకు సిమెంట్ అందజేత

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి సొంతింటి కలను సాకారం చేసేందుకు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్ సహాయం అందించారు.కల్వకుర్తి మున్సిపాలిటీలోని 16వ వార్డు శివాలయం కాలనీకి చెందిన శ్వేతతో పాటు 9వ వార్డు రాధాకృష్ణ కాలనీకి చెందిన శేఖర్, మహేష్ తమ ఇళ్ల నిర్మాణానికి సిమెంట్ లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే స్పందించి మూడు కుటుంబాలకు అవసరమైన సిమెంట్‌ను అందజేశారు.

గ్రంథాలయాల ఏర్పాటుతో విస్తృత పరిజ్ఞానం : ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం జిహెచ్ఎంసి పరిధిలోని బడంగ్‌పేట్ సర్కిల్, 59వ డివిజన్ జిల్లెలగూడ గాయత్రి నగర్‌లో 1.50 కోట్ల ప్రత్యేక నిధులతో నూతనంగా నిర్మించిన గ్రంథాలయ భవనాన్ని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి తో కలిసి, మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు, యువతకు విజ్ఞానాన్ని అందించడంతో పాటు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన ఈ గ్రంథాలయం స్థానిక ప్రజలకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్వర్గీయ సోమయ్య సేవలు చిరస్మరణీయం: గోలి శ్రీనివాస్ రెడ్డి

లింగారెడ్డిపల్లిలో స్మారక క్రికెట్ టోర్నమెంట్.. విజేతలకు బహుమతుల ప్రదానం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): సమాజ సేవలో స్వర్గీయ సోమయ్య అందించిన సేవలు మరువలేనివని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. వెల్దండ మండలం లింగారెడ్డిపల్లి గ్రామంలో స్వర్గీయ సోమయ్య వర్ధంతిని పురస్కరించుకొని మల్లెపాకుల శేఖర్ ఆధ్వర్యంలో లింగారెడ్డిపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గోలి శ్రీనివాస్ రెడ్డి సోమయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వర్గీయ సోమయ్య చేసిన సేవలు గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ఆయన జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. క్రీడలు యువతలో ఐక్యత, క్రమశిక్షణ, స్నేహభావం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి గ్రామానికి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన జట్లకు మల్లెపాకుల శేఖర్ నగదు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి సాధించిన డామినేటర్ జట్టుకు రూ.20 వేలు, రెండో బహుమతి సాధించిన లయన్స్ జట్టుకు రూ.15 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలుతో పాటు షీల్డ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట రాంరెడ్డి, కల్వకుర్తి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ గౌడ్, మాజీ మండల వైస్ చైర్మన్ అనిల్ కుమార్, పోతేపల్లి మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, లింగారెడ్డిపల్లి ఉప సర్పంచ్ బాలయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్, జాంగీర్, అంజి మాస్టర్, మల్లేష్, బొజ్జయ్య, వెల్దండ మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్, మాజీ ఎంపీటీసీలు లింగం, రాములు, హనుమంత్, నాగులు నాయక్, వెంకటయ్య, మల్లెపాకుల భాస్కర్, బీసీ సెల్ అధ్యక్షుడు నర్సింహ, ఎస్సీ సెల్ నాయకుడు నాగేష్, క్రీడాకారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వివిధ అభివృద్ధి, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యాపార సంస్థలను ప్రారంభించడంతో పాటు, నూతనంగా నియమితులైన పీఏసీఎస్ పాలకవర్గ సభ్యులను సన్మానించారు. విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించి, ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించారు. మొదట కడ్తాల్ పట్టణంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులు నూతనంగా ఏర్పాటు చేసిన కాఫీ షాపును మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆమనగల్ పట్టణంలో సాయికిరణ్ నూతనంగా ఏర్పాటు చేసిన బేకరీ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాపార రంగంలో నూతనంగా అడుగుపెడుతున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవల పీఏసీఎస్ డైరెక్టర్లుగా నియమితులైన సభ్యులతో పాటు నూతన చైర్మన్‌ను మండల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, రైతులకు మెరుగైన సేవలు అందిస్తూ సహకార రంగం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.



తదుపరి కల్వకుర్తి పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాల, పాఠశాల విద్యార్థుల జిల్లా స్థాయి క్రీడా పోటీలను జ్యోతి ప్రజ్వలన చేసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా భారతదేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిం చారు.చివరగా కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు. పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలకంగా నిలుస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



రూ.50 కోట్లతో కోదాడలో నిర్మిస్తున్న నవోదయ విద్యాలయం..

నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి ఉత్తమ్

నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి.. నాణ్యతలో రాజీ పడొద్దు: అధికారులకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశం

కోదాడ, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్): కోదాడ పట్టణంలో విద్యారంగ అభివృద్ధికి మరో మైలురాయిగా నిలవనున్న జవహర్ నవోదయ విద్యాలయ భవన నిర్మాణ పనులను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. పట్టణంలోని బాలాజీనగర్‌లో సుమారు రూ.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న నవోదయ విద్యాలయ నిర్మాణ పనుల పురోగతిని ఆయన సంబంధిత అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సమీక్షించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనులు ఏ దశలో ఉన్నాయనే విషయంతో పాటు ఇప్పటివరకు పూర్తయిన పనులు, మిగిలి ఉన్న పనులు, విద్యార్థులకు కల్పించనున్న మౌలిక సదుపాయాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పాఠశాల భవన నిర్మాణానికి సంబంధించిన ప్రణాళికలు, తరగతి గదులు, వసతి సదుపాయాలు, ఇతర మౌలిక వసతుల ఏర్పాటుపై ఆరా తీశారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించడమే లక్ష్యంగా నవోదయ విద్యాలయ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో జాప్యం జరగకుండా వేగవంతం చేయాలని, పనుల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని అధికారులకు స్పష్టం చేశారు. నిర్ణీత గడువులోగా అన్ని పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.నవోదయ విద్యాలయం అందుబాటులోకి వస్తే కోదాడ ప్రాంతంతో పాటు పరిసర ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అభ్యసించే అవకాశం మరింత మెరుగుపడనుంది.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నర్సింహా, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులు పీఎం స్వనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

బ్యాంకు రుణాలతో వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలి..

శంషాబాద్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ

గండిపేట(క్రైమ్ మిర్రర్): వీధి వ్యాపారులకు ఆర్థిక భరోసా కల్పించి, స్వయం ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంతో పాటు వారిని ఆర్థికంగా స్వావలంబులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి స్వనిధి పథకంపై జీహెచ్ఎంసీ శంషాబాద్ జోన్ పరిధిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శంషాబాద్ జోనల్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి జోనల్ కమిషనర్ కుమారి కె. చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరై వీధి వ్యాపారులకు పథకం ప్రయోజనాలను వివరించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయం మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడం అనే లక్ష్యానికి అనుగుణంగా తెలంగాణ మెప్మా ద్వారా మహిళా వీధి వ్యాపారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. పీఎం స్వనిధి పథకం ద్వారా వీధి వ్యాపారులకు బ్యాంకుల సహకారంతో రుణాలు అందించి, వారి వ్యాపారాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా శంషాబాద్ జోన్ పరిధిలోని మూడు సర్కిళ్లకు చెందిన డిప్యూటీ కమిషనర్లు ఒక్కో సర్కిల్ నుంచి నలుగురు చొప్పున మొత్తం 12 మంది వీధి వ్యాపారులను సన్మానించారు. చిరు వ్యాపారులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో



జోనల్ కమిషనర్ కె. చంద్రకళ మాట్లాడుతూ.. వీధి వ్యాపారులు ప్రధానమంత్రి స్వనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకొని బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలని సూచించారు. ఆ రుణాలను వ్యక్తిగత అవసరాలకు కాకుండా తమ స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని తెలిపారు. తీసుకున్న రుణాలను నిర్ణీత గడువులోగా క్రమం తప్పకుండా తిరిగి చెల్లించడం ద్వారా బ్యాంకుల్లో మంచి క్రెడిట్ చరిత్రను ఏర్పరచుకోవచ్చని, తద్వారా భవిష్యత్తులో మరిన్ని రుణాలు పొందేందుకు అవకాశాలు మెరుగుపడతాయని వివరించారు. రుణాలను సక్రమంగా వినియోగించుకొని వ్యాపారాలను విస్తరించుకోవడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని, కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని వీధి వ్యాపారులకు సూచించారు. ముఖ్యంగా మహిళా వ్యాపారులు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధి సాధించేలా ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు. వీధి వ్యాపారులు తమ వ్యాపార ప్రదేశాల వద్ద తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని జోనల్ కమిషనర్ సూచించారు. రోడ్లపై ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజారోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛమైన, పరిశుభ్రమైన శంషాబాద్ జోన్ నిర్మాణానికి జీహెచ్ఎంసీ అధికారులకు వ్యాపారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వీధి వ్యాపారులకు ఆర్థిక చేయూత అందించి వారిని స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించేందుకు బ్యాంకర్లు, మెప్మా అధికారులు, జీహెచ్ఎంసీ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో అదిబట్ల డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి, జల్‌పల్లి డిప్యూటీ కమిషనర్ బి. వెంకట్రామ్, శంషాబాద్ డిప్యూటీ కమిషనర్ బి. సుమన్ రావు, ప్రాజెక్ట్ డైరెక్టర్లు రాజశేఖర్, అశ్విని (యూసీడీ), ఇండియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, కో-ఆపరేటివ్ బ్యాంకుల మేనేజర్లు, టీఎఫ్ఎల్‌లు, ఆర్‌పీలు, ఇతర అధికారులు, వీధి వ్యాపారులు పాల్గొన్నారు.



కొత్తకోటలో అయ్యప్ప భక్తుల కోసం నిత్య అన్నప్రసాద వితరణ ప్రారంభం..

మకర సంక్రాంతి వరకు కొనసాగనున్న అన్నదాన కార్యక్రమం -- జోషి గోపాలకృష్ణ గురుస్వామి.





క్రైమ్ మిర్రర్ వనపర్తి: వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప క్షేత్రం ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప దీక్షాధారుల కోసం నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అయ్యప్ప సేవా సమితి వ్యవస్థాపకులు జోషి గోపాలకృష్ణ గురుస్వామి మాట్లాడుతూ.. గత 13 సంవత్సరాలుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది కూడా మకర సంక్రాంతి వరకు నిత్య అన్నప్రసాద వితరణ కొనసాగుతుందని తెలిపారు. ప్రతిరోజూ సుమారు 500 మంది వరకు అయ్యప్ప భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తారని పేర్కొన్నారు.కొత్తకోట పరిసర ప్రాంతాల్లో సుమారు 400 మంది అయ్యప్ప భక్తులు, అదేవిధంగా శబరిమల యాత్రకు పాదయాత్రగా, వాహనాల్లో వెళ్లే అయ్యప్ప స్వాములకు ఈ అన్నప్రసాద వితరణ ఎంతో సౌకర్యంగా ఉంటోందని తెలిపారు. యాత్రకు వెళ్లే, తిరుగు ప్రయాణంలో ఉండే భక్తులు సైతం ప్రతిరోజూ సుమారు 200 మంది వరకు అన్నప్రసాదం స్వీకరిస్తున్నారని వివరించారు.గోపాలకృష్ణ గురుస్వామి ఆధ్వర్యంలో అర్చకులు జంగం నటరాజ్ , అనీల్ స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నప్రసాద వితరణను ప్రారంభించారు. తొలిరోజు సుమారు 120 మంది అయ్యప్ప భక్తులు దీక్ష స్వీకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవా సమితి అధ్యక్షులు దూపం నాగరాజు, నిర్వాహకులు అనిల్ కుమార్, కవిందర్ రెడ్డి, మద్దిగట్ల బాలకృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, లింగేశ్వర్, గంగాధర్ , సత్యం సాగర్ ,శ్యామ్ సుందర్ గౌడ్ , రవి రెడ్డి , రఘునాథ్ రెడ్డి , ఉమా మహేశ్వర రెడ్డి , యాది రెడ్డి , డా' మోహన ,్ా రాజశేఖర్ , మోహన్ రెడ్డి , కట్ట శ్రీను , రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సాగుభూమి సంరక్షణతోనే భవిష్యత్ తరాలకు భరోసా

రాంపూర్‌లో ఖేత్ బచావో అభియాన్.. రైతులకు వ్యవసాయ శాస్త్రవేత్తల అవగాహన



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): రైతులు సాగుభూమిని సంరక్షించుకుంటూ భూసారాన్ని పెంపొందించుకోవాలని, భవిష్యత్ తరాలకు సారవంతమైన భూమిని అందించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామ రైతు వేదికలో వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తి ఆధ్వర్యంలో బుధవారం సాగుభూమి సంరక్షణ కార్యక్రమం 'ఖేత్ బచావో అభియాన్' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆత్మ డాక్టర్ మధుమోహన్, వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శ్రీకృష్ణ, డాక్టర్ సుధీర్ హాజరై రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. సాగుభూమి పరిరక్షణ, నేల సారవంతం పెంపు, భూసార పరీక్షల ఆవశ్యకత, సమతుల్య ఎరువుల వినియోగం, ప్రకృతి వ్యవసాయ పద్ధతుల గురించి వివరించారు. భూసారాన్ని కాపాడుకుంటూ తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించేలా రైతులు ఆధునిక సాగు పద్ధతులను అనుసరించాలని సూచించారు. అదేవిధంగా వ్యవసాయ ప్రాథమిక పాఠశాల ప్రారంభం గురించి వివరించారు. రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలపై అవగాహన కల్పించడం, నూతన సాగు పద్ధతులను నేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మార్కెట్లో మంచి ధర లభించే కూరగాయల పంటలను సాగు చేయాలని సూచించారు. దేశంలో పంటల ఉత్పత్తి, వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. పంటలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 8096248866, 9490028072 నంబర్లను సంప్రదించాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు.

అధిక దిగుబడినిచ్చిన వరి పంట పరిశీలన...: రాంపూర్ గ్రామానికి చెందిన చిన్న హరిమోహన్ రెడ్డి వ్యవసాయ పొలాన్ని అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు సందర్శించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వరి పంటలో అధిక దిగుబడి సాధించినట్లు తెలుసుకొని పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సాగు విధానాలు, పంట ఎదుగుదల, దిగుబడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులు పరస్పరం తమ అనుభవాలను పంచుకుంటూ అధిక దిగుబడికి అనుసరించిన పద్ధతులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, ఏపీఓ శివకుమార్, ఏడీఐ శోభారాణి, ఏఓ రేణుక చక్రవర్తి, ఏఈఓలు శ్రీనాథ్, అనిత, మహారాజా కంపెనీ చైర్మన్ పెద్ద హరిమోహన్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ చైర్మన్ మధు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కటికల యాదయ్య, మాజీ సర్పంచులు డి. యాదయ్య, శ్రీనివాసాచారి, మాజీ ఉప సర్పంచ్ యెన్నం మోహన్ రెడ్డి, వార్డు సభ్యులు డి. లాలమ్మ-జంగయ్య, కాకి రాము, గ్రామ రైతులు చిన్న హరిమోహన్ రెడ్డి, కృష్ణారెడ్డి, అశోక్ రెడ్డి, సలీం, పెంటయ్య, బోదాస్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై పశువులుంటే గోశాలకే:కమిషనర్ మురళీకృష్ణ హెచ్చరిక

200కు పైగా కోతులు అడవుల్లోకి తరలింపు


రామకృష్ణాపూర్ నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో రోడ్లపై పశువులను వదిలేస్తే పట్టుకుని గోశాలలకు తరలిస్తామని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాజీవ్ చౌక్, ప్రధాన రహదారులు, బి-జోన్ ప్రాంతాల్లో పశువుల సంచారం పెరిగి ప్రమాదాలకు కారణమవుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు అందుతున్నట్లు పేర్కొన్నారు.పశువుల యజమానులు ఐదు రోజుల్లోగా వాటిని తమ ఇళ్ల వద్ద కట్టేసి మేత ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గడువు దాటిన తర్వాత రోడ్లపై కనిపించే పశువులను పట్టుకుని గోశాలలకు తరలిస్తామని, తిరిగి అప్పగించబోమని స్పష్టం చేశారు.

అడవులకు 200కు పైగా కోతులు

పట్టణంలో కోతుల బెడద నివారణకు రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ తెలిపారు. ఇప్పటివరకు 200కు పైగా కోతులను పట్టుకుని జన్నారం అడవుల్లో వదిలినట్లు పేర్కొన్నారు. కోతుల సంచారం ఎక్కువగా ఉన్న ప్రాంతాల ప్రజలు శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. మురుగు కాలువల శుభ్రత, వీధి దీపాలు, రోడ్ల పరిశుభ్రతపై ఫిర్యాదులు వస్తే వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.



క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

9393929595

రాజేంద్రనగర్ జోన్‌లో ఘనంగా పీఎం స్వనిధి మహోత్సవ్

గండిపేట(క్రైమ్ మిర్రర్): వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబనకు, వారి వ్యాపార అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్వనిధి పథకంపై అవగాహన కల్పించడంతో పాటు, పథకం ద్వారా లబ్ధి పొందిన వ్యాపారులను ప్రోత్సహించే ఉద్దేశంతో జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోన్ స్థాయిలో పీఎం స్వనిధి మహోత్సవ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బండ్లగూడలోని ప్లైడ్ ఓఎస్ ఫంక్షన్ హాల్‌లో జోనల్ కమిషనర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ మహిళా కమిషన్ సభ్యురాలు కుమారి ఎ. సదాలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఈ మహోత్సవంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని సుమారు 320 మంది వీధి వ్యాపారులు పాల్గొన్నారు. పీఎం స్వనిధి పథకం ద్వారా రుణాలు పొంది తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకున్న లబ్ధిదారుల విజయాలను ప్రతిబింబించేలా ఆరు సర్కిళ్ల వారీగా ప్రత్యేక ఫోటో గ్యాలరీని ఏర్పాటు చేసి ప్రదర్శించారు. ఈ ఫోటో గ్యాలరీ ద్వారా పథకం వల్ల వీధి వ్యాపారులకు కలిగిన ప్రయోజనాలను, వారి ప్రగతి ప్రయాణాన్ని వివరించే ప్రయత్నం చేశారు. మహోత్సవంలో భాగంగా వీధి వ్యాపారులు స్వయంగా తయారుచేసిన వివిధ రకాల ఆహార పదార్థాలతో ఫుడ్ స్ట్రీట్ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేశారు. వ్యాపారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు, ఆహార పదార్థాల విక్రయాల ద్వారా తమ వ్యాపార నైపుణ్యాన్ని చాటుకునే





అవకాశం లభించింది. ఈ ఫుడ్ స్ట్రీట్ కార్యక్రమం మహోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పీఎం స్వనిధి పథకం కింద రుణాలు పొంది, వాటిని నిర్ణీత వాయిదాల్లో క్రమం తప్పకుండా తిరిగి చెల్లించిన 24 మంది వీధి వ్యాపారులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా గుర్తించారు. ముఖ్యంగా మహిళా వీధి వ్యాపారులు, దివ్యాంగ వ్యాపారులు, తమ కృషితో విజయగాథలు సాధించిన లబ్ధిదారుల ప్రయాణాన్ని కార్యక్రమంలో వివరించారు. రుణాలను సద్వినియోగం చేసుకుంటూ క్రమశిక్షణతో తిరిగి చెల్లింపులు చేయడం ద్వారా ఇతర వ్యాపారులకు ఆదర్శంగా నిలిచిన వారి సేవలను గుర్తించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిలిచింది. వీధి వ్యాపారులకు ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారి వ్యాపారాలకు గుర్తింపు కల్పించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, స్వయం ఉపాధి అవకాశాలను బలోపేతం చేయడంలో పీఎం స్వనిధి వంటి పథకాల ప్రాధాన్యతను ఈ మహోత్సవం చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ఎల్.పి. మల్లయ్య, పి. పాపయ్య, వి. సురేందర్, అహ్మద్ సైఫుల్లా, అరుణ కుమారి, ప్రాజెక్ట్ అధికారులు వై. కరుణాకర్, యుగంధర్ రెడ్డి, స్వాతి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు తదితరులు పాల్గొన్నారు.



శంషాబాద్ జోన్‌లో మొబైల్ షీ టాయిలెట్, స్వీపింగ్ మెషీన్ ప్రారంభం

గండిపేటక్రైమ్ మిర్రర్: గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) శంషాబాద్ జోన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు, మహిళలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించేందుకు మరో ముందడుగు పడింది. ఇందులో భాగంగా శంషాబాద్ జోనల్ కార్యాలయం వద్ద జోనల్ కమిషనర్ కె. చంద్రకళ మొబైల్ షీ టాయిలెట్‌తో పాటు అదిబట్ల సర్కిల్--15కు కేటాయించిన ఆధునిక స్వీపింగ్ మెషీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కె. చంద్రకళ మాట్లాడుతూ.. శంషాబాద్ జోన్ పరిధిలో నిర్వహించే ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాలు, ప్రత్యేక సమావేశాలు, ఇతర ప్రజా కార్యక్రమాలకు హాజరయ్యే మహిళలకు పరిశుభ్రమైన, సురక్షితమైన టాయిలెట్ సదుపాయాలు అందించడమే మొబైల్ షీ టాయిలెట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లో మహిళలు పారిశుద్ధ్య పరమైన ఇబ్బందులు ఎదుర్కోకుండా ఈ మొబైల్ టాయిలెట్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా అదిబట్ల సర్కిల్--15కు కేటాయించిన స్వీపింగ్ మెషీన్ ద్వారా రహదారులపై పేరుకుపోయే దుమ్ము, ధూళి, ఇతర వ్యర్థాలను సమర్థవంతంగా తొలగించేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. ఆధునిక యంత్రాల వినియోగంతో రోడ్ల పరిశుభ్రత మెరుగుపడటమే కాకుండా పారిశుద్ధ్య సిబ్బందిపై పని భారం కూడా తగ్గుతుందని తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధిలో పౌరులకు మెరుగైన సేవలు అందించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగంలోకి తీసుకువస్తున్నామని, పారిశుద్ధ్య నిర్వహణలో నిరంతర పర్యవేక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ చీఫ్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ డి. కిష్టప్ప, డిప్యూటీ కమిషనర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఎస్‌డబ్ల్యూఎం), అసిస్టెంట్ ఇంజినీర్లు (ఎస్‌డబ్ల్యూఎం), ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.5,016 విరాళం

నాగిళ్ళ ఎస్సీ కాలనీలో నూతన దేవాలయ నిర్మాణానికి సహకారం



క్రైమ్ మిర్రర్ (రంగారెడ్డి జిల్లా ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం నాగిళ్ళ గ్రామంలోని ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ దేవాలయానికి గోసుల వెంకటేష్ యాదవ్ జర్నలిస్ట్ రూ.5,016 దేవాలయ కమిటీ అధ్యక్షుడు పల్లెటి జగన్‌కు విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో చాట్ల శివ, పల్లెటి తిరుపతయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు. దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించడం పట్ల కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
6 గురువారం 12-11-2026



టీఆర్ఎస్ పార్టీలో యువత చేరికలు

నీరుడు సర్వేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన హైదర్షాకోట్ యువకులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రాజకీయంగా యువతను ఆకర్షిస్తూ పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని తెలంగాణ రక్షణ సేన పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నీరుడు సర్వేష్ ముదిరాజ్ అన్నారు. నియోజకవర్గంలోని 123వ డివిజన్ హైదర్షాకోట్ విలేజ్‌కు చెందిన పలువురు యువకులు ఆయన ఆధ్వర్యంలో టీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్తీక్ గౌడ్, సన్నీ, శశిధర్ తదితర యువకులకు నీరుడు సర్వేష్ ముదిరాజ్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. యువత రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సర్వేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పార్టీ పట్ల యువతలో ఆసక్తి పెరుగుతోందని, రానున్న రోజుల్లో మరింత మంది యువకులు పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. యువతకు తగిన ప్రాధాన్యత కల్పిస్తూ వారి అభిప్రాయాలు, ఆలోచనలకు పార్టీలో అవకాశం కల్పిస్తామని తెలిపారు. హైదర్షాకోట్‌తో పాటు నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ చేరికలతో స్థానికంగా పార్టీ కార్యకలాపాలకు మరింత ఊతం లభిస్తుందని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

18 ఎకరాల భూమి సమస్యను పరిష్కరించి దళిత రైతులకు న్యాయం చేయాలి

బాధిత రైతులకు 600 గజాల చొప్పున స్థలం ఇవ్వాలి

కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్ నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్) హయత్‌నగర్ మండల పరిధిలోని సర్వే నంబర్ 255/1లో ఉన్న 18 ఎకరాల భూమి సమస్యను పరిష్కరిం చి, బాధిత దళిత రైతులకు న్యాయం చేయాలని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డిరంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కోరారు. సుమారు 70 సంవత్సరాలుగా ఈ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులభూములను డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం పేరుతో ప్రభుత్వం స్వాధీనం చేసుకుందని ఆయన పేర్కొన్నారు. భూములపై హక్కులు కోల్పోయి బాధిత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ వివాదంపై సమగ్ర విచారణ జరిపి, భూముల హక్కులకు సంబంధించిన వాస్తవాలను వెలికి తీయాలని,అర్హులైన రైతులకు న్యాయం జరిగేలా సంబంధిత రెవెన్యూ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.


రైతులకు 600 గజాల స్థలం ఇవ్వాలి: గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2022లో బాధిత రైతులకు ఎకరానికి 500 గజాల స్థలం కేటాయించేలా నిర్ణయం తీసుకుని, అందుకునంబంధించి నంతకాల సేకరణ కూడా చేపట్టారని సుధీర్ రెడ్డి గుర్తుచేశారు. అయితే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం బాధిత రైతులకు 300 గజాల స్థలం మాత్రమే ఇచ్చేలా ప్రతిపాదించడం సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు. భూములు కోల్పోతున్న బాధిత రైతులకు న్యాయమైన పరిహారంగా ఒక్కొక్కరికి 600 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.

పేదలకు పట్టాలు ఇవ్వడంలో జాప్యం ఎందుకు?: అలాగే సాహెబ్‌నగర్ శ్రీ వెంకటేశ్వరకాలనీ వీకర్ సెక్షన్ పరిధిలోని సర్వేనంబర్ 71/1లో నివసిస్తున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సంబంధించిన సమస్యను కూడా ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 58, 59 జీవోల కింద పట్టాల కోసం దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఇందులో సుమారు 23 మంది 59 జీవో కింద ఒక్కొక్కరు రూ.1.55 లక్షల చొప్పున ప్రభుత్వానికి చెల్లించారని పేర్కొన్నారు.రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయి లోపరిశీలనలు పూర్తి చేయడంతో పాటు లబ్ధిదారుల జాబితా కూడా సిద్ధమైందని తెలిపారు. ఈ ప్రాంతంలో దాదాపు 80 గజాల స్థలంలో ఇళ్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్న పేద కుటుంబాలకు ఇప్పటివరకు పట్టాలు మంజూరు చేయకపోవడం విచారకరమన్నారు.రెండు సమస్యలపై ప్రభుత్వం, రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి బాధిత న్యాయం చేయాలని సుధీర్ రెడ్డి కలెక్టర్‌ను కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు కటేపాక స్మైలాబ్, గంగాని నాగేష్, దుబ్బాక నవీన్, జయ ఈశ్వర్, బోడ శ్రీరాములు,కటేపాక ప్రవీణ్, గంగాని శ్రీను, బోడ శ్రవణ్, గంగాని ప్రవీణ్ తదితరులతో పాటు శ్రీ వెంకటేశ్వర కాలనీ వీకర్ సెక్షన్ మాజీ అధ్యక్షుడు కృష్ణ, బొమ్మడ శీను, రామా చారి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యతీంద్ర సప్తతిలో 70 మంది మహిళా సాధకులకు ఘన సన్మానం








గండిపేట(క్రైమ్ మిర్రర్): సమాజ సేవలో విశిష్ట సేవలందిస్తూ వివిధ రంగాల్లో తమదైన ముద్ర వేసిన 70 మంది మహిళా ప్రముఖులను శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి ఘనంగా సత్కరించారు. చిన్నజీయర్ స్వామి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న యతీంద్ర సప్తతి వేడుకల్లో భాగంగా 'మాతృసవనం' పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి ధీరేంద్ర శాస్త్రి, ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు భయ్యాజీ జోషి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజ అభ్యున్నతికి కృషి చేస్తున్న మహిళలను గుర్తించి గౌరవించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. సాధారణ కుటుంబ నేపథ్యాల నుంచి ప్రస్థానం ప్రారంభించి, ఎన్నో సవాళ్లను అధిగమిస్తూ సేవా మార్గంలో ఉన్నత స్థాయికి చేరుకున్న మహిళలను ఈ సందర్భంగా సత్కరించారు. మాతృసవనం కార్యక్రమం నిర్వహించడం వెనుక ఉన్న ఉద్దేశాన్ని చిన్నజీయర్ స్వామి వివరిస్తూ.. మహిళలను గౌరవించడం ద్వారా శ్రీరామచంద్రుడు, భగవద్ రామానుజాచార్యుల అనుగ్రహం పొందవచ్చని తెలిపారు. రామాయణంలోని ఒక సంఘటనను ఈ సందర్భంగా గుర్తుచేశారు. రావణుడిపై యుద్ధం అనంతరం విభీషణుడు శ్రీరాముడిని కలిసి భరతుడిపై అంతటి ప్రేమకు కారణమేమిటని ప్రశ్నించగా, భరతుడు కైకేయి మాత కుమారుడని, అందుకే తనకు అతనిపై ప్రత్యేకమైన ప్రేమ ఉందని శ్రీరాముడు సమాధానమిచ్చినట్లు వివరించారు. అలాగే శబరి అనే గిరిజన మహిళ అందించిన ఆతిథ్యాన్ని శ్రీరాముడు స్వీకరించిన సంఘటన నుంచి భగవద్ రామానుజాచార్యులు సమస్త జీవులు భగవంతుడి దృష్టిలో సమానులనే గొప్ప సందేశాన్ని సమాజానికి అందించారని పేర్కొన్నారు. సుమారు వెయ్యి సంవత్సరాల క్రితమే రామానుజాచార్యులు మహిళలను సమానంగా గౌరవించి, వారికి పవిత్రమైన అష్టాక్షరి మంత్రాన్ని ఉపదేశించారని గుర్తుచేశారు. భారతీయ సంస్కృతిలో మహిళలకు అత్యున్నత స్థానం ఉందని, మాతృమూర్తులను గౌరవించడం మన సంప్రదాయంలో అంతర్భాగమని అన్నారు. ఈ సందర్భంగా సన్మానం అందుకున్న మహిళలను అభినందిస్తూ.. సాధారణ స్థాయి నుంచి తమ ప్రయాణాన్ని ప్రారంభించి, సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో ఉన్నత స్థాయికి ఎదిగారని కొనియాడారు. తన తల్లి అందించిన మార్గదర్శకత్వాన్ని కూడా చిన్నజీయర్ స్వామి గుర్తుచేసుకున్నారు. తన ఆచార్యుల ఆదేశాలను పాటిస్తూ వారి సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చేయాలని తన తల్లి సూచించేవారని తెలిపారు. తన తల్లి పట్ల కృతజ్ఞతాభావంతో సమాజానికి సేవలందిస్తున్న మాతృమూర్తులను సత్కరించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. బాగేశ్వర్ ధామ్ పీఠాధిపతి ధీరేంద్ర శాస్త్రి మాట్లాడుతూ.. చిన్నజీయర్ స్వామి మహిళా సాధకులను గౌరవిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం తనకు ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. ఇదే స్ఫూర్తితో బాగేశ్వర్ ధామ్‌లోనూ మహిళలను సత్కరించే కార్యక్రమాన్ని నిర్వహిస్తానని ప్రకటించారు. ముచ్చింతల్‌లో నిర్వహించిన విధంగా లక్ష కొబ్బరికాయలతో హనుమంతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు చిన్నజీయర్ స్వామి బాగేశ్వర్ ధామ్‌కు విచ్చేయాలని ఈ సందర్భంగా ఆహ్వానించారు. ఆధ్యాత్మికతతో పాటు సమాజ సేవకు ప్రాధాన్యతనిస్తూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో వేద గురుకులం విద్యార్థులు ప్రదర్శించిన మల్లఖంబ విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శారీరక దారుఢ్యం, ఏకాగ్రత, సమతుల్యతకు ప్రతీకగా నిలిచే ఈ విన్యాసాలను విద్యార్థులు అద్భుతంగా ప్రదర్శించడంతో సభకు హాజరైన ప్రేక్షకులు ఆశ్చర్యానికి గురయ్యారు. వారి ప్రతిభకు సభికుల నుంచి విశేష ప్రశంసలు లభించాయి. యతీంద్ర సప్తతి వేడుకల్లో భాగంగా నిర్వహించిన మాతృసవనం కార్యక్రమం మహిళా శక్తి, మాతృత్వం, సేవాభావం, సమానత్వం వంటి విలువలను చాటిచెప్పింది.

సేల్స్‌ఫోర్స్‌ను సందర్శించిన ఎంజీఐటీ, సీబీఐటీ ప్రిన్సిపాళ్లు

సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుపై కీలక చర్చలు.. ఏజెంటిక్ ఏఐ సాంకేతికతపై ప్రత్యేక అవగాహన



గండిపేట(క్రైమ్ మిర్రర్): పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య పరస్పర సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా మహాత్మా గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ), చైతన్య భారతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ) కళాశాలల ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని మణికొండలో ఉన్న సేల్స్‌ఫోర్స్ సంస్థను సందర్శించింది. ఈ సందర్భంగా రెండు కళాశాలల్లో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు పరిశ్రమ ఆధారిత శిక్షణ, నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ ప్రతినిధి బృందంలో ఎంజీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. చంద్ర మోహన్ రెడ్డి, సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు, డైరెక్టర్ -- ఇండస్ట్రీ అండ్ ఇన్‌స్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్రొఫెసర్ టి.వి. రాజినీకాంత్‌తో పాటు డాక్టర్ ఎన్.ఎల్.ఎన్. రెడ్డి, డాక్టర్ వై. రమాదేవి, డాక్టర్ ఎం.వి. రమణ తదితర సీనియర్ అధ్యాపకులు పాల్గొన్నారు. సేల్స్‌ఫోర్స్ తరఫున ప్రవీణ్ శ్రీనాధుని, రమేష్, కౌశిక్ ప్రతినిధి బృందానికి స్వాగతం పలికారు. అనంతరం ఎంజీఐటీ, సీబీఐటీ కళాశాలల్లో సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయడానికి రూపొందించిన ప్రతిపాదిత కార్యాచరణ ప్రణాళికను వివరించారు. ఈ కేంద్రాల ద్వారా విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై ప్రత్యక్ష శిక్షణ, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలు అందించేందుకు ఉన్న అవకాశాలను చర్చించారు. ఈ పర్యటనలో భాగంగా సేల్స్‌ఫోర్స్ ప్రతినిధి రమేష్ ఏజెంటిక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు. క్లౌడ్ ఆధారిత సాంకేతికతలను ఉపయోగించి ఏఐ ఏజెంట్లను, ఏజెంటిక్ బాట్‌లను ఎలా అభివృద్ధి చేయవచ్చో ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా తెలియజేశారు. వివిధ పనులను స్వయంచాలకంగా నిర్వహించడం, సమాచారాన్ని విశ్లేషించడం, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవడంలో ఏఐ ఏజెంట్లు ఏ విధంగా సహాయపడతాయో వివరించారు. ముఖ్యంగా సంస్థలు, కార్యాలయాల్లో వీటి వినియోగం ద్వారా పని విధానాలను సరళీకృతం చేయడంతో పాటు సమయం ఆదా చేయడం, ఉత్పాదకత పెంచడం, కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సేల్స్‌ఫోర్స్‌కు చెందిన సాంకేతిక భాగస్వాములు, పరిశ్రమలతో ఉన్న అనుబంధ వ్యవస్థ గురించి కూడా వివరించారు. ఇంజినీరింగ్ విద్యార్థుల్లో పరిశ్రమలు ఆశిస్తున్న నైపుణ్యాలు, ఉద్యోగ నియామక ప్రక్రియలు, ప్రతిభావంతులైన అభ్యర్థుల ఎంపికకు అనుసరిస్తున్న ప్రమాణాలపై కూడా సమావేశంలో చర్చించారు. విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం, ప్రాక్టికల్ నాలెడ్జ్, సమస్యలను పరిష్కరించే సామర్థ్యం, నూతన సాంకేతికతలను నేర్చుకునే ఆసక్తిని ఉద్యోగ నియామకాల సమయంలో ఏ విధంగా అంచనా వేస్తారో సేల్స్‌ఫోర్స్ ప్రతినిధులు వివరించారు. ఈ పర్యటన ద్వారా అధ్యాపకులకు ఆధునిక ఏఐ సాంకేతికతలు, పరిశ్రమల అవసరాలు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై విలువైన అవగాహన లభించింది. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, ఉద్యోగ అవకాశాలు, పరిశ్రమ ఆధారిత శిక్షణ, సంయుక్త విద్యా కార్యక్రమా లను అందించేందుకు కొత్త మార్గాలు ఏర్పడనున్నాయి. ప్రతిపాదిత సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు కార్యరూపం దాల్చితే విద్యార్థులతో పాటు అధ్యాపకుల సాంకేతిక సామర్థ్యాలు మరింత మెరుగుపడతాయని కళాశాల వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి. మారుతున్న సాంకేతిక రంగానికి అనుగుణంగా ఇంజినీరింగ్ విద్యను తీర్చిదిద్దడంతో పాటు, విద్యాసంస్థల్లో నేర్చుకునే పరిజ్ఞానానికి పరిశ్రమల్లో అమలవుతున్న సాంకేతికతకు మధ్య అంతరాన్ని తగ్గించేందుకు ఈ భాగస్వామ్యం దోహదపడుతుందని పేర్కొన్నారు.



అనాథగా మారిన కుటుంబానికి అండగా మాలే రవీందర్ రెడ్డి.. రూ.లక్ష ఆర్థిక సాయం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాలే రవీందర్ రెడ్డి అండగా నిలిచారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం చీపునుంతల గ్రామానికి చెందిన చలచీమల భిక్షపతి (45) గత వారం మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. ఈ విషయం తెలుసుకున్న మాలే రవీందర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి భార్య జంగమ్మకు రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మొత్తాన్ని భిక్షపతి ఇద్దరు కుమార్తెల చదువుల కోసం వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి తోడుగా నిలవడం తన బాధ్యతగా భావిస్తున్నానని, ఇద్దరు అమ్మాయిల చదువుకు ఈ ఆర్థిక సహాయం కొంతవరకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న, మాజీ సర్పంచ్ బండి రఘుపతి, నాయకులు ఎర్ర వెంకట్రాజిరెడ్డి, మాలే రామచంద్రారెడ్డి, రాజీవరెడ్డి, పెంటయ్య, నరేష్, యాదగిరి, శివ, శ్యామ్లాల్, చెన్నకేశవులు, చెన్నయ్య, పరమేష్, వెంకటయ్య, రాజు, పార్వతాలు, జంగయ్య, రామకిష్టయ్య, రాములు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వడ్డేపల్లి లో ఏ ఐ మొబైల్ చెస్ట్ ఎక్స్ రే ఉచిత వైద్య శిబిరం

క్రైమ్ మిర్రర్, నాంపల్లి: నాంపల్లి మండలం ప్రభుత్వ ప్రాథమిక వైద్య కేంద్రం పరిధిలోని వడ్డేపల్లి ఆరోగ్య ఉప కేంద్రం పరిధిలో వడ్డేపల్లి, స్వాములవారి లింగోటం గ్రామ పంచాయతీల ఆవరణలో బుధవారం డాక్టర్ భవాని సాగర్ ఆదేశానుసారం ఏ ఐ మొబైల్ చెస్ట్ ఎక్స్ రే వైద్య ఉచిత శిబిరం నాంపల్లి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రం ఆధ్వర్యంలో నల్గొండ వైద్యం బృందం ఏ సి ఎఫ్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ శిబిరంలో బిపి, షుగర్, వివిధ రుగ్మతలు ఉన్నవారికి వైద్య పరీక్ష నిర్వహించి ఎక్స్ రే తీయించి వారికి మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎస్టిఎస్ సైదులు, ఎస్టిఎల్ ఎస్ వసంత, టీబి నోడల్ పర్సన్ శ్రీధర్, శ్రీనివాస్, ఎక్స్ రే టెక్నీషియన్ అజీజ్, టీబీ ఎలర్ట్ ఇండియా స్టాఫ్ ఇనాయత్, శ్రీను, వెంకన్న, ఏ ఎన్ ఎం కర్నాటి మహాలక్ష్మి, ఆశాలు జి.అండాలు, ఐటి పాముల విజయలక్ష్మి, ఏ.శోభ, తల్లోజు ధనమ్మ వడ్డేపల్లి, ఎస్ డబ్ల్యూ లింగోటం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు



సోనియా గాంధీ జీవితంపై తెలుగు సినిమా తీస్తా: జగ్గారెడ్డి కీలక ప్రకటన

సంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే నిర్మాతలు..

రూ.2 కోట్లు ప్రకటించిన జూలకంటి ఆంజనేయులు

సినిమా కొరకు 50 మందితో కమిటీ ఏర్పాటు

రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ చేతుల మీదుగా షూటింగ్ ప్రారంభం

ఇందిరాగాంధీ నుంచి రాహుల్‌గాంధీ వరకు రాజకీయ ప్రస్థానం

సోనియా జీవితంలోని కీలక ఘట్టాలు సినిమాలో చిత్రీకరణ

మంచి దర్శకుడి కోసం అన్వేషణ.. నిధుల సమీకరణకు కసరత్తు





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: సోనియాగాంధీ స్వయంగా రచించిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం ఆధారంగా ఆమె జీవిత చరిత్రను తెలుగులో సినిమాగా తెరకెక్కిస్తానని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రకటించారు. సంగారెడ్డిలో నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాకు సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలే నిర్మాతలుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. సినిమా నిర్మాణానికి నియోజకవర్గ కాంగ్రెస్ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు రూ.2 కోట్లు ఇస్తానని ప్రకటించారు. సినిమా నిర్మాణం కోసం 50 మందితో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని జగ్గారెడ్డి తెలిపారు. ఈ కమిటీని గాంధీ భవన్ పిఆర్వో హరిప్రసాద్ పర్యవేక్షిస్తారని వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు నిధుల సమీకరణకు సిద్ధం కావాలని కోరారు. మంచి దర్శకుడిని ఎంపిక చేసి సినిమా నిర్మాణాన్ని చేపడతామని చెప్పారు. ఏర్పాట్లు పూర్తయిన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌ను ఆహ్వానించి వారి చేతుల మీదుగా షూటింగ్ ప్రారంభిస్తామని తెలిపారు. సోనియాగాంధీ జీవితంలోని ముఖ్యమైన ఘట్టాలను సినిమాలో చూపిస్తామని జగ్గారెడ్డి వివరించారు. ఇందిరాగాంధీ కోడలిగా, రాజీవ్‌గాంధీ భార్యగా, రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీల తల్లిగా ఆమె ఎదుర్కొన్న అనుభవాలు, కుటుంబంలో ఎదురైన విషాదాలు, రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత చేసిన సేవలను తెరకెక్కిస్తామని చెప్పారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల హత్యల అనంతరం కుటుంబాన్ని ముందుకు నడిపించిన తీరు, రాహుల్, ప్రియాంకలను తీర్చిదిద్దిన విధానం సినిమాలో ప్రధానంగా ఉంటాయని పేర్కొన్నారు. సోనియాగాంధీకి ప్రధాని పదవిపై ఎలాంటి వ్యామోహం లేదని జగ్గారెడ్డి అన్నారు. యుపిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు ప్రధానిగా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నప్పటికీ, ఆ పదవిని మన్మోహన్‌సింగ్‌కు అప్పగించడం ఆమె రాజకీయ జీవితంలో చారిత్రాత్మక నిర్ణయమని కొనియాడారు. సోనియాగాంధీ, మన్మోహన్‌సింగ్, రాహుల్‌గాంధీల ఆలోచనల నుంచి ఉపాధి హామీ పథకం రూపుదిద్దుకుందని తెలిపారు. రాహుల్‌గాంధీ దేశానికి ప్రధానమంత్రి కావాలని సోనియాగాంధీ ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవస్థ సముద్రమంత లోతైనదని, దానిని సోనియాగాంధీ పూర్తిగా అధ్యయనం చేశారని జగ్గారెడ్డి వ్యాఖ్యానించారు.

ప్రొఫెసర్ తేజశ్రీకి న్యాయం చేయాలంటూ రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఎదుట కవిత ఆందోళన

వీసీని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది- టీఆర్ఎస్ అధినేత్రి కవిత ఆరోపణ

ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని డిమాండ్..

అర్ధరాత్రి దాటినా కొనసాగిన బైఠాయింపు



గండిపేట(క్రైమ్ మిర్రర్): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ తేజశ్రీకి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ అధినేత్రి కవిత రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళనకు దిగారు. బాధితురాలు ఫిర్యాదు చేసి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంలో బాధితురాలికి మద్దతుగా పోలీస్‌స్టేషన్ ఎదుట రెండు గంటలకు పైగా బైఠాయించి నిరసన తెలిపారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న తేజశ్రీపై వర్సిటీ వైస్‌ఛాన్సలర్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారనే ఆరోపణలు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై బాధితురాలు సుమారు 15 రోజుల క్రితమే పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, ఇప్పటివరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడం, కనీసం ఫిర్యాదు స్వీకరించినట్లు రసీదు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని కవిత మండిపడ్డారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యవసాయ విశ్వవిద్యాలయం వీసీని కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. బాధితురాలు ముందుగానే పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం బాధాకరమన్నారు. మంగళవారం ప్రొఫెసర్ తేజశ్రీ సుమారు ఎనిమిది గంటల పాటు పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేసిన తర్వాతే పోలీసులు స్పందించి ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని చెప్పడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని విమర్శించారు. ఫిర్యాదు చేసిన 15 రోజుల వరకు ఎలాంటి ఎఫ్ఐఆర్ నమోదు చేయకుండా, కనీసం ఫిర్యాదు స్వీకరణకు సంబంధించిన రసీదు కూడా ఇవ్వకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. మహిళలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం, బాధితులకు అండగా నిలవాల్సిన పోలీసు వ్యవస్థ ఈ విధంగా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో మహిళలకు రక్షణ లేని దుర్మార్గ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. ఇప్పటికైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తామని చెప్పడం వల్ల మహిళా కమిషన్‌లో ఇప్పటికే ఉన్న ఫిర్యాదుకు మరింత బలం చేకూరే అవకాశం ఉందని కవిత పేర్కొన్నారు. బాధితురాలు తేజశ్రీకి తాము అండగా ఉంటామని, ఆమెకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. మహిళా అధ్యాపకురాలికి సంబంధించిన ఈ వ్యవహారంలో నిష్పక్షపాతంగా విచారణ జరిపి, ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం జరిగేలా పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని కోరారు.

అక్రమ డంపింగ్‌పై కొరడా.. రూ.29,500 జరిమానా

గండిపేట(క్రైమ్ మిర్రర్): పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలిగిస్తూ నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా పారవేస్తున్న వారిపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కొరడా ఝళిపించారు. అలాగే వ్యాపార సంస్థలు తప్పనిసరిగా చెత్త బిన్ ఏర్పాటు చేసుకోవాలనే నో బిన్ -- నో ట్రేడ్ నిబంధనలను ఉల్లంఘిస్తున్న వారిపైనా చర్యలు చేపట్టారు. నార్సింగి సర్కిల్--45 పరిధిలోని 127, 128 వార్డుల్లో సర్కిల్ డిప్యూటీ కమిషనర్ (డీసీ) జి. లక్ష్మారెడ్డి పర్యవేక్షణలో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిని గుర్తించి మొత్తం రూ.29,500 జరిమానా విధించారు. ఇందులో నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను అక్రమంగా పారవేసినందుకు రూ.25,000, నో బిన్ -- నో ట్రేడ్ నిబంధనలు పాటించని వ్యాపార సంస్థలకు రూ.4,500 జరిమానా విధించారు. ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ సంపత్, శానిటేషన్ ఫీల్డ్ అసిస్టెంట్ల (ఎస్ఎఫ్ఏ) సహకారంతో ఈ తనిఖీలు చేపట్టారు. రహదారులు, ఖాళీ స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలను పడేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడమే కాకుండా ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయని అధికారులు పేర్కొన్నారు. ప్రతి వ్యాపార సంస్థ తప్పనిసరిగా చెత్త సేకరణ కోసం బిన్ ఏర్పాటు చేసుకోవాలని, వ్యర్థాలను నిర్ణీత పద్ధతిలో మాత్రమే పారవేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో వ్యాపారులు, నిర్మాణ రంగానికి చెందిన వారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. ముమ్ముందు కూడా 127, 128 వార్డుల్లో ప్రత్యేక తనిఖీలు కొనసాగిస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి హెచ్చరించారు. నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో ప్రజలు, వ్యాపారులు మున్సిపల్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.



అప్పుల బాధతో కూలీ ఆత్మహత్య

హత్నూర మండలం సికిండ్లపూర్‌లో విషాదం



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: అప్పుల బాధలు భరించలేక ఓ వ్యక్తి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన హత్నూర మండలం సికిండ్లపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎరుకల నర్సింలు(45) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అప్పులు ఎక్కువ కావడం, వాటిని తిరిగి చెల్లించే పరిస్థితి లేకపోవడంతో కొంతకాలంగా తీవ్ర మనస్తాపానికి గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. భార్యాభర్తల ఆరోగ్యం కూడా సరిగా లేకపోవడంతో అప్పులు చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో నవంబర్ 10వ తేదీ రాత్రి సుమారు 8 గంటలకు భోజనం చేసిన అనంతరం బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో భార్య కవిత, కుమారుడు శ్రవణ్ చుట్టుపక్కల ప్రాంతాల్లో వెతికారు. అయినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో ఇంటికి తిరిగి వస్తాడని భావించి నిద్రపోయారు. నవంబర్ 11వ తేదీ తెల్లవారుజామున గ్రామానికి చెందిన నరసింహారెడ్డి ఉపాధి పనులకు వెళ్తుండగా మచ్చూరి రాములు బోరు సమీపంలోని కానుగా చెట్టుకు నర్సింలు ఉరివేసుకొని వేలాడుతూ కనిపించాడు. వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. దీంతో భార్య, కుమారుడు, బంధువులు అక్కడికి చేరుకొని చూడగా అప్పటికే నర్సింలు మృతి చెంది ఉన్నాడు. అప్పుల బాధలు భరించలేక జీవితంపై విరక్తితో తన భర్త ఆత్మహత్య చేసుకున్నాడని, ఈ ఘటనలో ఎవరి పైనా తమకు అనుమానం లేదని మృతుడి భార్య కవిత పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



ఐకమత్యంతో పనిచేసి బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలి

కార్యకర్తలకు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపు

గండిపేట(క్రైమ్ మిర్రర్): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డిని బుధవారం పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ డివిజన్ సీనియర్ నాయకుడు శీలం తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్తీక్ రెడ్డి నివాసానికి చేరుకున్న నాయకులు, కార్యకర్తలు ఆయనకు స్వీట్లు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఐకమత్యంతో, సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి పార్టీ ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసినప్పుడే పార్టీ మరింత పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త తమ తమ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై చురుకుగా స్పందిస్తూ పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ తీసుకురావాలని అన్నారు. అమ్మ సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు పార్టీ పదవులను అందరికీ తగిన ప్రాధాన్యత కల్పించే విధంగా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా బుద్వేల్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో బీఆర్ఎస్ పార్టీ మరింత పుంజుకోవాల్సిన అవసరం ఉందని, ఇందుకోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ఆదేశించారు. పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలకు కట్టుబడి ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో పనిచేయాలని, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్తీక్ రెడ్డి సూచించారు. కార్యకర్తలే పార్టీకి బలమని, వారి కృషి, అంకితభావంతోనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం తిరుపతిరెడ్డి, సదాల వెంకటరెడ్డి, రాజారెడ్డి, సతీష్ యాదవ్, జీవన్ దాస్, ఎడ్లకాడి సూర్యం, శివ ముదిరాజ్, దేవదాస్, ఆనంద్ రెడ్డి, శ్రీను, ఉమారెడ్డి, వెంకట్ రెడ్డి, ఏ. రవి, శ్రీకాంత్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా పీఎం స్వానిధి మహోత్సవ్

వీధి వ్యాపారుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వ పథకాలు దోహదం : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





గండిపేట(క్రైమ్ మిర్రర్): వీధి వ్యాపారుల ఆర్థిక స్వావలంబన, ఉపాధి అవకాశాల మెరుగుదల, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించే లక్ష్యంతో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) రాజేంద్రనగర్ జోన్, అత్తాపూర్ సర్కిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పీఎం స్వానిధి మహోత్సవ్' వేడుకలు ఘనంగా జరిగాయి. మైలార్‌దేవ్‌పల్లి పరిధిలోని ప్రైడ్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రధానమంత్రి స్ట్రీట్ వెండర్స్ ఆత్మనిర్భర్ నిధి (పీఎం స్వానిధి) పథకం ద్వారా వీధి వ్యాపారులకు అందుతున్న ఆర్థిక సహాయం, రుణ సదుపాయాలు, డిజిటల్ చెల్లింపుల ప్రయోజనాలు, వ్యాపారాభివృద్ధికి ఉన్న అవకాశాలపై ఈ సందర్భంగా అధికారులు అవగాహన కల్పించారు. చిరు వ్యాపారులు ఆర్థికంగా ఎదగడంతో పాటు స్వయం ఉపాధి రంగంలో మరింత స్థిరపడేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. వీధి వ్యాపారులు నగర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సామాన్య ప్రజలకు నిత్యావసర వస్తువులు, సేవలను అందిస్తూ వేలాది కుటుంబాలకు ఉపాధి కల్పిస్తున్న చిరు వ్యాపారులకు ప్రభుత్వాలు అండగా నిలవడం అభినందనీయమన్నారు. పీఎం స్వానిధి వంటి పథకాలను అర్హులైన వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. చిన్న వ్యాపారులకు పెట్టుబడి కోసం ఇబ్బందులు ఎదురుకాకుండా రుణ సదుపాయాలు కల్పించడం, వారి వ్యాపారాలను విస్తరించుకునేందుకు ప్రోత్సాహం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలను అలవాటు చేసుకోవడం ద్వారా వ్యాపారంలో పారదర్శకత పెరగడంతో పాటు ఆధునిక ఆర్థిక వ్యవస్థలో భాగస్వాములు కావచ్చని అన్నారు. వీధి వ్యాపారుల సంక్షేమం, అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, జీహెచ్ఎంసీ అధికారులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో వీధి వ్యాపారులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
8 గురువారం 12-11-2026




భీమారంలో రూ.10 లక్షలతో అభివృద్ధి పనులు

డ్రైనేజీ నిర్మాణం, రెండు సోలార్ హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

భీమారం, నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్): మండల కేంద్రంలోని భీమారం గ్రామంలో రూ.10 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు బుధవారం శ్రీకారం చుట్టారు. రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి చొరవతో ఈ నిధులు మంజూరయ్యాయి.ఇందులో భాగంగా గొల్లవాడలోని 11వ వార్డు జాతీయ రహదారి నుంచి మల్లన్న ఆలయం వరకు డ్రైనేజీ నిర్మాణానికి డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించారు. గ్రామంలో విద్యుత్ వెలుగుల కోసం సీఎస్ఆర్ నిధుల నుంచి మరో రూ.5 లక్షలతో రెండు సోలార్ హైమాస్ట్ లైట్లు మంజూరు చేశారు. వీటిలో ఒకటి పద్మశాలి వాడలో, మరొకటి గొల్లవాడలో ఏర్పాటు చేశారు.డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ ఉస్కామల్ల విజయలక్ష్మి, పున్నం చందు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోడేటి రవి, ఉపసర్పంచ్ కోలా సత్తమ్మ కిష్టయ్య కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మంత్రి వివేక్ వెంకటస్వామికి సర్పంచి విజయలక్ష్మి, పున్నం చందు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేష్, కాంట్రాక్టర్ గుండు తిరుపతి, వార్డు సభ్యుడు డి.తిరుపతి, నాయకులు ఆవుల సురేష్, తువ్వ తిరుపతి,వార్డు ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

కల్వకుర్తిలో జాబ్ మేళా.. 100 మందికి పైగా నిరుద్యోగుల హాజరు



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: పట్టణంలోని 7వ వార్డులో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో జాబ్ మేళా నిర్వహించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో, మున్సిపల్ చైర్‌పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎంఎన్‌సీ కంపెనీ ప్రతినిధులు ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగ యువత నుంచి మంచి స్పందన లభించింది. 100 మందికి పైగా నిరుద్యోగులు జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాల కోసం తమ వివరాలను నమోదు చేసుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, కంపెనీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం


క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని కామన్ పల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కే.రజిత,కే.లలిత లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికయ్యారు. వీరిని గ్రామ సర్పంచ్ సత్యమ్మవెంకటయ్య పాఠశాల ఎల్.ఎల్ హెడ్మాస్టర్ ఎర్రం.చంద్రయ్య అధ్యక్షతన వారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు వారు చేసిన సేవలను గమనించి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నుకోవడం గర్వించదగ్గ విషయమని వారు సూచించారు. ఇంకా వారు విద్యార్థులకు మంచి విద్యాబోధన చేసి ఇంకా ఎన్నో తమ ఉపాధ్యాయులుగా సన్మానాలు గౌరవాలు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గ్రామపంచాయతీ సెక్రెటరీ ఎల్లమ్మ, ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



70 మంది సైనికులు, రక్షణ రంగ శాస్త్రవేత్తలకు చిన్నజీయర్ స్వామి సత్కారం

యతీంద్ర సప్తతి నాలుగో రోజు వేడుకల్లో ఘనంగా సన్మానం.. ముఖ్య అతిథిగా ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత భయ్యాజీ జోషి





గండిపేట(క్రైమ్ మిర్రర్): దేశ రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవలందించిన సైనికులు, భారత రక్షణ రంగాన్ని సాంకేతికంగా బలోపేతం చేస్తున్న శాస్త్రవేత్తలను సముచితంగా గౌరవిస్తూ ముచ్చింతల్‌లోని శ్రీరామనగరంలో నిర్వహిస్తున్న యతీంద్ర సప్తతి ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యతీంద్ర సప్తతి వేడుకల్లో భాగంగా నాలుగో రోజు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి 70 మంది సాయుధ దళాల సిబ్బంది, రక్షణ రంగ శాస్త్రవేత్తలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సీనియర్ నాయకుడు భయ్యాజీ జోషి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశ సేవలో విశిష్టమైన కృషి చేసిన సైనికులు, శాస్త్రవేత్తలకు ఈ సన్మానాలు అందజేశారు. ఆపరేషన్ సిందూర్‌లో అమరులైన ఆరుగురు సైనికుల కుటుంబ సభ్యులతో పాటు ఆ ఆపరేషన్‌లో పాల్గొన్న సైనిక సిబ్బందిని కూడా సత్కరించారు. దేశ సార్వభౌమత్వం, భద్రత కోసం వారు చేసిన త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. సత్కారం అందుకున్న వారిలో కార్గిల్ యుద్ధ వీరుడు, అత్యున్నత సైనిక పురస్కారం పరమవీర చక్ర గ్రహీత, రిటైర్డ్ హానరరీ కెప్టెన్ యోగేంద్ర సింగ్ యాదవ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అతి పిన్న వయసులో పరమవీర చక్ర పురస్కారం అందుకున్న వీరుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాగే పాకిస్థాన్‌కు యుద్ధ ఖైదీగా చిక్కినప్పటికీ తీవ్రమైన మానసిక, శారీరక హింసను ఎదుర్కొంటూ భారత రక్షణ రహస్యాలను వెల్లడించని రిటైర్డ్ గ్రూప్ కెప్టెన్ కె. నచికేతను కూడా సత్కరించారు. అగ్ని, బ్రహ్మోస్ వంటి క్షిపణి కార్యక్రమాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన సుమారు 25 మంది రక్షణ రంగ శాస్త్రవేత్తలకు కూడా గౌరవం లభించింది. ఈ సందర్భంగా చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ.. దేశం కోసం అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన వీర సైనికులు, శాస్త్రవేత్తలను సత్కరించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. మతాలు, కులాలు, భాషలు, సంస్కృతుల్లో అపారమైన వైవిధ్యం ఉన్నప్పటికీ భారతదేశం ఒకే దేశంగా ఐక్యంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. గతంలో అపారమైన సంపద, సైనిక బలం కలిగిన సోవియట్ యూనియన్ వంటి దేశాలు విడిపోయినా, భారతదేశం మాత్రం తన ప్రత్యేకమైన ఆధ్యాత్మిక, సాంస్కృతిక పునాదుల కారణంగా ఐక్యతను నిలుపుకుందని వివరించారు. భగవద్ రామాను జాచార్యుల వంటి మహనీయులు అందించిన సమాన త్వం, మానవతా విలువలు దేశ ఐక్యతకు బలమైన పునాదులుగా నిలిచాయని అన్నారు. మన సంప్రదా యాలను మనం ఆచరిస్తూనే ఇతరుల సంప్రదాయాలను గౌరవించాలి అనే రామానుజాచార్యుల సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. భారతదేశం ఎన్నడూ ఇతర దేశాలపై ఆధిపత్యం చెలాయించాలని కోరుకోలేదని, అందరితో శాంతియుతంగా జీవించడమే మన దేశ విధానమని పేర్కొన్నారు. అయితే ఇతరుల దురుద్దేశాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ భారతదేశ సైనిక సామర్థ్యం, సంకల్ప బలానికి నిదర్శనమని చిన్నజీయర్ స్వామి పేర్కొన్నారు. దేశ రక్షణలో సైనికుల ధైర్యసాహసాలు, శాస్త్రవేత్తల పరిశోధనలు రెండూ సమానమైన ప్రాధాన్యత కలిగి ఉన్నాయని తెలిపారు. వెయ్యి సంవత్సరాలకు పైగా క్రితం భగవద్ రామానుజాచార్యులు సమాజంలో సమానత్వాన్ని ఆచరణలో చూపించారని గుర్తుచేశారు. అప్పటివరకు ఆలయ ప్రవేశానికి, పవిత్ర మంత్రాన్ని వినడానికి అవకాశం లేని అణగారిన వర్గాలకు ఆలయ ద్వారాలు తెరిచి, పవిత్ర మంత్రాన్ని అందించడం ద్వారా సామాజిక సమానత్వానికి గొప్ప సందేశాన్ని ఇచ్చారని వివరించారు. ఆర్ఎస్ఎస్ సీనియర్ నాయకుడు భయ్యాజీ జోషి మాట్లాడుతూ.. భారతదేశం అనాదిగా మహర్షులు, సాధువులు, ఆధ్యాత్మిక గురువుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగుతున్న దేశమని అన్నారు. కాలానుగుణంగా మహనీయులు సమాజానికి దిశానిర్దేశం చేస్తూ దేశ సాంస్కృతిక, ఆధ్యాత్మిక విలువలను కాపాడారని పేర్కొన్నారు. దండయాత్రలు చేసిన విదేశీ ఆక్రమణదారులు ఆలయాలను ధ్వంసం చేయడం ద్వారా భారతదేశ ఆత్మగౌరవాన్ని, ఆధ్యాత్మికతను నాశనం చేయవచ్చని భావించారని, రాజులను ఓడించడం ద్వారా దేశ స్ఫూర్తిని దెబ్బతీయాలని ప్రయత్నించారని తెలిపారు. అయితే ప్రతిసారీ భారతదేశం మరింత శక్తితో తిరిగి నిలబడిందని అన్నారు. దీనికి అయోధ్యలో నిర్మితమైన రామమందిరం ఒక గొప్ప ఉదాహరణగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఎన్నో అవరోధాలను అధిగమించి భారతీయ సమాజం తన ఆధ్యాత్మిక వారసత్వాన్ని తిరిగి ప్రతిష్ఠించుకుందని వివరించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగాలు చేసిన సైనిక కుటుంబాలను గౌరవించడం, శాస్త్రవేత్తల కృషిని గుర్తించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ కార్యక్రమం చాటి చెప్పింది. యతీంద్ర సప్తతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం దేశభక్తి, సేవాభావం, సమానత్వం, జాతీయ ఐక్యత సందేశాలను మరోసారి చాటిచెప్పింది.

ఉత్సాహంగా 'సింగరేణి' క్రికెట్ టోర్నీ ప్రారంభం





క్రీడల్లోలాగే రక్షణతో కూడిన ఉత్పత్తిలోనూ రాణించాలి: జీఎం రాధాకృష్ణ

రామకృష్ణాపూర్ నవంబర్ 11 (క్రైమ్ మిర్రర్) : క్రీడలు మానసిక స్థైర్యంతో పాటు ఉద్యోగుల్లో క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని మందమర్రి ఏరియా జీఎం ఎన్.రాధాకృష్ణ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ నిర్వహిస్తున్న కంపెనీ స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం స్థానిక ఠాగూర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా హాజరైన జీఎం క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ... సింగరేణిలోని 45 వేల మంది కార్మికుల్లో సగానికి పైగా యువతే ఉండటం సంస్థకు దక్కిన గొప్ప బలమన్నారు. క్రీడల్లో చూపే ఉత్సాహాన్ని, ప్రతిభను రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనలోనూ కనబరచాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు. కోల్ ఇండియా స్థాయి పోటీలలోనూ రాణించి సంస్థ కీర్తిప్రతిష్ఠలను పెంచాలని ఆకాంక్షించారు.


తొలి మ్యాచ్‌లో ఆర్జీ-1, ఆర్జీ-2 విజయం: మూడు రోజుల పాటు సాగే ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో సింగరేణి వ్యాప్తంగా 6 జట్లు పోటీపడుతున్నాయి. తొలి మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆర్జీ-3, భూపాలపల్లి జట్టుపై ఆర్జీ-1, ఆర్జీ-2 ఏరియా జట్టు ఘన విజయం సాధించింది.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సీఎంఓఏఐ అధ్యక్షుడు రమేష్, డీజీఎం (పర్సనల్) సీహెచ్ అశోక్, ఏజెంట్ ఖాదిర్, నాయకులు ఇప్పకాయల లింగయ్య, కార్తీక్, సీనియర్ పీఓ సురేందర్, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ శివ, వివిధ ఏరియాల క్రీడా పర్యవేక్షకులు, తెలంగాణ రాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ రిఫరీలు, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ బోర్‌వెల్స్‌పై ఎమ్మార్వో ఉక్కుపాదం..

అనుమతులు లేకుండా బోర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవు

రెండు అక్రమ బోర్‌వెల్స్‌కు రూ.15 వేల జరిమానా

పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, నవంబర్ 11: అమీన్‌పూర్ డివిజన్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమంగా బోర్‌వెల్స్ ఏర్పాటు చేస్తున్న వారిపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. భూగర్భ జలాల వినియోగంలో ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించే వారిపై అమీన్‌పూర్ ఎమ్మార్వో వెంకటేష్ ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ క్రమంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన రెండు బోర్‌వెల్స్‌ను గుర్తించిన అధికారులు, సంబంధిత నిర్వాహకులకు మొత్తం రూ.15 వేల జరిమానా విధించారు. అక్రమ బోర్ల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మార్వో వెంకటేష్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ అనుమతులు లేకుండా బోర్‌వెల్స్ ఏర్పాటు చేస్తే ఎంతమాత్రం ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. బోర్లు వేసే ముందు తప్పనిసరిగా సంబంధిత అధికారుల నుంచి అనుమతులు పొందాలని సూచించారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అక్రమ బోర్‌వెల్స్ నియంత్రణకు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. భూగర్భ జలాల పరిరక్షణకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 12-11-2026
9

గ్లోబల్ సమ్మిట్ కు భారీ భద్రత ఏర్పాట్లు...!





ఫ్యూచర్ సిటీలో అంతర్జాతీయ సదస్సుకు సర్వం సిద్ధం..!

మీర్‌ఖాన్‌పేట్ లో డీజీ శిఖా గోయల్, ఐజీపీ కార్తికేయ పర్యటన

త్రివిధ దళాలతో కలిసి భద్రతా ఏర్పాట్ల పరిశీలన

ప్రజలకు ఇబ్బంది లేకుండా సమ్మిట్ నిర్వహణే లక్ష్యం --- సీపీ తరుణ్ జోషి

మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): రంగారెడ్డి జిల్లా: కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో జరగనున్న ప్రతిష్ఠాత్మక ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా బుధవారం స్కిల్ యూనివర్సిటీ ప్రాంగణాన్ని సీనియర్ పోలీసు అధికారులు, త్రివిధ దళాల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు సందర్శించి సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్శనలో తెలంగాణ ప్రభుత్వ హోం శాఖ ముఖ్య కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ శ్రీమతి శిఖా గోయల్, తెలంగాణ ఇంటెలిజెన్స్ ఐజీపీ, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఎల్. కార్తికేయ, అవినాష్ కుమార్, మహేశ్వరం డీసీపీ కె. నారాయణ రెడ్డి తో పాటు పలువురు సీనియర్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.భారత ఆర్మీ, నేవీ,ఎయిర్‌ఫోర్స్ ప్రతినిధులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు కూడా ఈ సందర్శనలో పాల్గొని సదస్సు ఏర్పాట్లను పరిశీలించారు.ప్రతిష్ఠాత్మక గ్లోబల్ సమ్మిట్ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న నేపథ్యంలో, పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి భద్రతా ప్రణాళికలు, పోలీసు సన్నద్ధత, సంబంధిత ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి మాట్లాడుతూ ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న గ్లోబల్ సమ్మిట్ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ కార్యక్రమమని, సదస్సుకు హాజరయ్యే ప్రముఖులు, ప్రతినిధులు, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు, ఇంటెలిజెన్స్ విభాగాల సమన్వయం, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధత, వివిధ శాఖల మధ్య సమర్థవంతమైన సమన్వయంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని, ప్రజలకు వీలైనంత తక్కువ అసౌకర్యం కలిగేలా సదస్సు సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

సందర్శన సందర్భంగా సదస్సుకు సంబంధించిన ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల సన్నద్ధత, భద్రతా అవసరాలు, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలను ఉన్నతాధికారులు సమీక్షించారు.డిసెంబర్ 7 నుంచి 9, 2026 వరకు మూడు రోజుల పాటు మీర్‌ఖాన్‌పేట్‌లోని స్కిల్ యూనివర్సిటీ ప్రాంగణంలో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026లో జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులు, పారిశ్రామిక రంగ ప్రముఖులు, ఇతర విశిష్ట అతిథులు పాల్గొనే అవకాశం ఉంది.ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరుగుతుండటంతో, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, పోలీసు సన్నద్ధత, వివిధ ప్రభుత్వ శాఖలతో సమన్వయానికి కమిషనరేట్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది.

కశ్మీర్‌లో ఉగ్ర కాల్పులు..

ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు

జమ్మూకశ్మీర్‌లోని కుల్గాంలో సీఆర్పీఎఫ్‌పై ఉగ్రదాడి

అఖ్రాన్ చెక్‌పోస్టు వద్ద కాల్పులు


ముగ్గురు సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు

ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం

ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాల గాలింపు

జమ్మూకశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు కాల్పులకు తెగబడ్డారు. కుల్గాం జిల్లాలోని అఖ్రాన్ ప్రాంతంలో సీఆర్పీఎఫ్ భద్రతా సిబ్బందిపై బుధవారం మధ్యాహ్నం దాడి చేశారు. ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మిర్ బజార్ సమీపంలోని చెక్‌పోస్టు వద్ద ఈ ఘటన చోటుచేసుకుంది. మోటార్‌సైకిళ్లపై వచ్చిన దుండగులు మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో చెక్‌పోస్టు వద్ద విధుల్లో ఉన్న జవాన్లపై కాల్పులు జరిపారు. అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ సిబ్బంది ఎదురుకాల్పులు జరిపారు. వెంటనే క్విక్ రియాక్షన్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. గాయపడిన జవాన్లను చికిత్స నిమిత్తం అనంత్‌నాగ్ జిల్లాలోని ఆసుపత్రికి తరలించారు. దాడి అనంతరం దుండగులు అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో భద్రతా బలగాలు పరిసర ప్రాంతాలను చుట్టుముట్టి గాలింపు చేపట్టాయి. ఉగ్రవాదుల ఆచూకీ కోసం కూంబింగ్ కొనసాగుతోంది. ఘటన నేపథ్యంలో కుల్గాం పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. దాడికి పాల్పడిన వారిని గుర్తించేందుకు బలగాలు ప్రయత్నిస్తున్నాయి.ం

సాగునీటి ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు సమీక్ష.. కీలక ఆదేశాలు జారీ



ఏపీలో సాగునీటి ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారించారు. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాల ప్రస్తుత పరిస్థితిపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ప్రభుత్వం నిర్దేశించుకున్న 36 ప్రాజెక్టులను రాబోయే రెండున్నర సంవత్సరాల్లో పూర్తి చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.ఈ సమీక్షలో భాగంగా ఎత్తిపోతల పథకాల మరమ్మతులు, నిర్వహణ, ఇరిగేషన్ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు. రాష్ట్రంలోని సాగునీటి ఎత్తిపోతల ప్రాజెక్టులన్నింటినీ జలహారతి కార్పొరేషన్ ద్వారా పర్యవేక్షించాలని సీఎం సూచించారు. దీనివల్ల వాటి నిర్వహణ, పర్యవేక్షణ మరింత సమర్థవం తంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే, విద్యుత్ రంగానికి ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ ఉన్న తరహాలోనే, జలవనరుల కోసం కూడా ప్రత్యేకంగా ఒక వాటర్ రెగ్యులేటరీ కమిషన్ ఏర్పాటు చేసే అంశంపై అధ్యయనం చేయాలని చంద్రబాబు అధికారులకు సూచించారు. ఈ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన సాధ్యాసాధ్యాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

వాహేతర సంబంధం బయటపెడతాడని దారుణం..

పదో తరగతి విద్యార్థిని చంపిన మహిళ, మైనర్ బాలుడు

తమ సంబంధం చూశాడని బాలుడిపై కక్ష పెంచుకున్న జంట

కూల్ డ్రింక్‌లో కలుపు మందు కలిపి తాగించిన నిందితులు

ఆసుపత్రిలో 18 రోజులు చికిత్స పొంది మరణించిన విద్యార్థి

హత్య కేసులో యువతి, మైనర్ బాలుడిని అరెస్ట్ చేసిన పోలీసులు



తెలంగాణలోని ఖమ్మం జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. తమ వివాహేతర సంబంధం గురించి ఇంట్లో చెబుతానని బెదిరించినందుకు గాను 19 ఏళ్ల యువతి, 14 ఏళ్ల బాలుడు కలిసి 15 ఏళ్ల పదో తరగతి విద్యార్థిని విషం పెట్టి చంపేశారు. చికిత్స పొందుతూ 18 రోజుల తర్వాత బాధితుడు మృతి చెందడంతో ఈ దారుణం వెలుగులోకి వచ్చింది. పోలీసుల వివరాల ప్రకారం.. కల్లూరు ప్రాంతానికి చెందిన జిల్లేల రవి (15) అనే బాలుడు సత్తుపల్లిలో పదో తరగతి చదువుతున్నాడు. దసరా సెలవులకు తన సొంత గ్రామానికి వచ్చాడు. అదే గ్రామంలో, తన భర్త నుంచి ఆరు నెలలుగా దూరంగా ఉంటున్న అపర్ణ (19) అనే యువతి తన అమ్మమ్మ ఇంట్లో నివసిస్తోంది. ఈ క్రమంలో ఆమెకు స్థానికంగా ఉండే 14 ఏళ్ల బాలుడితో పరిచయం ఏర్పడింది. అక్టోబర్ 20న అపర్ణ, మైనర్ బాలుడు ఏకాంతంగా ఉండగా రవి చూశాడు. ఈ విషయం వారి కుటుంబ సభ్యులకు చెబుతానని హెచ్చరించాడు. దీంతో భయపడిన ఆ ఇద్దరూ రవిని అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్నారు. పథకం ప్రకారం అక్టోబర్ 21న మైనర్ బాలుడు, రవిని ఊరి చివరకు తీసుకెళ్లి కలుపు మందు కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చాడు.కూల్ డ్రింక్ తాగిన వెంటనే రవి గొంతులో మంట, నోటిలో పొక్కులు వంటి లక్షణాలు కనిపించాయి. నిందితులను నిలదీయగా విషం కలిపినట్లు అంగీకరించడంతో రవి తన కుటుంబ సభ్యులకు విషయం చెప్పాడు. వారు వెంటనే అతడిని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి, ఆ తర్వాత పరిస్థితి విషమించడంతో వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఈ నెల 8న రవి మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కల్లూరు పోలీసులు హత్య కేసు నమోదు చేసి, నిందితులిద్దరినీ అరెస్ట్ చేశారు. వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. యువతిని సత్తుపల్లి సబ్-జైలుకు, మైనర్ బాలుడిని వరంగల్‌లోని జువైనల్ హోంకు పంపించారు. ఈ ఘటనపై తదుపరి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల జీతాల్లో కోతకు మార్గదర్శకాలు ఖరారు

జీతం నుంచి 15 శాతం లేదా రూ.10,000 కోత విధించే అవకాశం

కలెక్టర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక అథారిటీకి తల్లిదండ్రులు ఫిర్యాదు చేయవచ్చు

60 రోజుల్లో విచారణ పూర్తి చేసి ఉత్తర్వులు జారీ చేయనున్న అధికారులు

ఇప్పటికే హైదరాబాద్, కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల నుంచి 5 ఫిర్యాదులు

వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో కోత విధించేందుకు ఉద్దేశించిన చట్టం అమలు దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇందుకు సంబంధించిన విధివిధానాలను సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ ఖరారు చేసి, ప్రభుత్వ ఆమోదం కోసం పంపింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం, నిర్లక్ష్యానికి గురైన తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేసేలా, ఉద్యోగి నెల జీతం నుంచి 15 శాతం లేదా రూ.10,000 (ఏది తక్కువైతే అది) కోత విధించనున్నారు.ఈ ఏడాది తెలంగాణ శాసనసభ ఆమోదించిన "తెలంగాణ ఉద్యోగుల జవాబుదారీతనం, తల్లిదండ్రుల పోషణ పర్యవేక్షణ చట్టం-2026"కు ఏప్రిల్‌లో గవర్నర్ ఆమోదం లభించిన విషయం తెలిసిందే. ఈ చట్టం అమలు కోసం రూపొందించిన ముసాయిదా నిబంధనల ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగులైన తమ పిల్లలు (కుమారులు, కుమార్తెలు లేదా దత్తత తీసుకున్న పిల్లలు) తమను నిర్లక్ష్యం చేస్తున్నారని భావించే తల్లిదండ్రులు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలోని ప్రత్యేక అథారిటీకి ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుదారులు తమకు సరైన జీవనాధారం లేదని, తమ ఆదాయ వనరుల వివరాలను వెల్లడించాల్సి ఉంటుంది.దరఖాస్తు అందిన 10 రోజుల్లోగా సంబంధిత ఉద్యోగికి అథారిటీ నోటీసులు జారీ చేస్తుంది. ఫిర్యాదు కాపీలు, ఇతర పత్రాలను కూడా జతచేసి పంపుతుంది. ఉద్యోగి తన వాదన వినిపించేందుకు అవకాశం కల్పిస్తారు. ఇరువురూ విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది. ఉద్యోగి స్పందించకపోయినా, విచారణకు రాకపోయినా జీతంలో కోత విధిస్తూ ఏకపక్షంగా ఉత్తర్వులు జారీ చేసే అధికారం అథారిటీకి ఉంటుంది.



పాఠశాలకు నీటి శుద్ధి యంత్రాన్ని అందజేసిన పార్లమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని రాంపూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు ఆసరా సొసైటీ అనే స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి నేటి శుద్ధి యంత్రాన్ని అందజేయడం జరిగింది. ఆసరా సొసైటీ ఎన్జీవో వ్యవస్థాపకుడు గూడెపు రవికుమార్ను వారు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద రావు, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గుడాల వెంకటేష్, బిజెపి పార్టీ జిల్లా నాయకులు కాటంపల్లి అంజిలయ్య, పుంగి హరికృష్ణ, చాపల పురుషోత్తం జి రవికుమార్ మంచమని రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

టిప్పర్ ఢీకొని ద్విచక్రవాహనంపై వెళ్తున్న మహిళ మృతి

భర్త కళ్ల ముందే భార్య మృతి.. నేరేడుచర్లలో విషాదం



క్రైమ్ మిర్రర్ ,హుజూర్ నగర్ :నేరేడుచర్ల పట్టణంలో బుధవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టిప్పర్ ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో సూరమ్మ (40) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. భర్త కళ్ల ముందే భార్య ప్రాణాలు కోల్పోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..

ఖమ్మం జిల్లా నాగులవంచ గ్రామానికి చెందిన బొమ్మిని వెంకన్న, ఆయన భార్య సూరమ్మ ద్విచక్రవాహనంపై మిర్యాలగూడ నుంచి హుజూర్‌నగర్‌కు వెళు_న్నారు. ఈ క్రమంలో నేరేడుచర్ల వద్ద వేగంగా వచ్చిన టిప్పర్ వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సూరమ్మ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందింది టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగమే ప్రమాదానికి కారణమని వెంకన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు....

ట్రంప్ ప్రతిపాదిత 'విజయ తోరణం'పై కెన్నెడీ కుటుంబం కేసు

కెన్నెడీ, వేలాది సైనికుల సమాధుల వీక్షణకు అడ్డంకి అని ఆరోపణ

ప్రాజెక్టును 14 రోజులు నిలిపివేస్తూ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసిన కోర్టు

కాంగ్రెస్ అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టారని ఫిర్యాదులో ఆరోపణ

అమెరికా రాజధాని వాషింగ్టన్‌లో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్మించ తలపెట్టిన 'విజయ తోరణం' ¯తీఅబఎజూష్ణుశ్రీ ఘతీఎష్ట్ర) వివాదానికి దారితీసింది. ఈ నిర్మాణం మాజీ అధ్యక్షుడు జాన్ ఎఫ్ కెన్నెడీ సమాధి వీక్షణకు అడ్డుగా ఉంటుందని ఆరోపిస్తూ, ఆయన కుటుంబ సభ్యులు కోర్టును ఆశ్రయించారు. ఈ ప్రాజెక్టును నిలిపివేయాలని కోరుతూ వారు దావా వేశారు. దీంతో ఈ ప్రతిష్ఠాత్మక నిర్మాణంపై నీలినీడలు కమ్ముకున్నాయి. వర్జీనియాలోని ఆర్లింగ్టన్ జాతీయ స్మశానవాటికకు ముఖద్వారం వద్ద 250 అడుగుల (76 మీటర్లు) ఎత్తుతో ఈ ఆర్చ్‌ను నిర్మించాలని ట్రంప్ ప్రభుత్వం ప్లాన్ చేసింది. అయితే, ఈ నిర్మాణం వల్ల జాన్ ఎఫ్ కెన్నెడీ సమాధితో పాటు అక్కడ ఖననం చేసిన వేలాది మంది సైనిక వీరుల సమాధులను చూసేందుకు శాశ్వతంగా అడ్డంకి ఏర్పడుతుందని కెన్నెడీ కుటుంబంలోని తొమ్మిది మంది సభ్యులు తమ పిటిషన్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. గత వారం ఈ ప్రాజెక్టుకు నేషనల్ క్యాపిటల్ ప్లానింగ్ కమిషన్ ఆమోదం తెలిపినప్పటికీ, అమెరికా జిల్లా జడ్జి తాన్యా చుట్కన్ 14 రోజుల పాటు నిర్మాణ పనులపై తాత్కాలిక స్టే విధించారు. కెన్నెడీ కుటుంబ సభ్యులు తమ ఫిర్యాదులో, ఈ నిర్మాణం వల్ల చారిత్రక ప్రాధాన్యమున్న వీక్షణ రేఖలకు (ంఅస్ట్రష్ట్మిశ్రీఅఅవం) తీవ్ర నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ఆర్లింగ్టన్ శ్మశానవాటికను సందర్శించే అనుభూతిని ఈ ఆర్చ్ పూర్తిగా మార్చివేస్తుందని, సమాధులకు ఇది 'శాశ్వత అవమానం' అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాబర్ట్, ఎథెల్ కెన్నెడీల ఏడుగురు పిల్లలతో పాటు వారి మనవడు, మాజీ కాంగ్రెస్ సభ్యుడు జో కెన్నెడీ, టెడ్ కెన్నెడీ కుమారుడు ఎడ్వర్డ్ కెన్నెడీ జూనియర్ ఈ దావా వేసిన వారిలో ఉన్నారు.



డబ్బింగ్ పూర్తి

'భోగి' మూవీ కోసం తన పాత్ర తాలూకు డబ్బింగ్ పూర్తి చేశారు సులోచన రాణి. శర్వానంద్ హీరోగా నటించిన పీరియాడికల్ యాక్షన్ డ్రామా 'భోగి'. ఈ చిత్రంలో అనుపమా పరమేశ్వరన్ , డింపుల్ హయతి హీరోయిన్లుగా నటించారు. సంపత్ నంది దర్శకత్వంలో లక్ష్మీ రాధా మోహన్ సమర్పణలో కేకే రాధామోహన్ నిర్మించిన ఈ సినిమా నవంబరు 12న విడుదల కానుంది. 1960ల ప్రా రంభంలో మహారాష్ట్ర--ఆదిలాబాద్ సరిహద్దు నేపథ్యంతో కథనం సాగుతుంది. ఇందులో గంగ పాత్రలో శర్వానంద్, కందుల సులోచనారాణిగా అనుపమ పరమేశ్వరన్ , మందారంగా డింపుల్ హయతి నటించారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుగుతున్నాయి. కాగా, ఈ సినిమాకు సంబంధించి తన డబ్బింగ్ వర్క్‌ను అనుపమ పూర్తి చేశారని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించారు

అమ్మ పాత్ర అని నో చెప్పాలనుకోలేదు: శ్రీనిధీ శెట్టి



"కేజీఎఫ్: చాప్టర్ 1', 'కేజీఎఫ్: చాప్టర్ 2' చిత్రాలకు మంచి విజయం లభించింది. కానీ, ఆ తర్వాత నేను చేసిన తమిళ చిత్రం 'కోబ్రా'కు ఆశించిన స్థాయిలో ప్రేక్షక ఆదరణ లభించలేదు. ఇలా కెరీర్ స్టార్టింగ్‌లోనే సక్సెస్, ఫెయిల్యూర్స్‌ను చూడగలిగాను. ఒక సినిమా హిట్ కావడం అనేది మన చేతుల్లోనే లేదని తెలుసుకున్నాను. కంటెంట్ పరంగా నాకు నచ్చిన సినిమాలు చేసుకుంటూ వస్తున్నాను. 'ఆదర్శ కుటుంబం' కూడా నా మనసుకి నచ్చి ఎంపిక చేసుకున్న సినిమానే" అని శ్రీనిధీ శెట్టి అన్నారు. వెంకటేష్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందిన సినిమా 'ఆదర్శ కుటుంబం--హౌస్ నెం.47'. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్ పై సూర్యదేవర రాధాకృష్ణ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీనిధీ శెట్టి విలేకరులతో మాట్లాడుతూ--"ఈ సినిమాలో నాది అమ్మ పాత్ర అని నో చె??పాలనుకోలేదు. వెంకటేశ్, త్రివిక్రమ్‌గార్ల కాంబినేషన్ అంటేనే స్పెషల్. అందుకే ఈ చిత్రంలో కచ్చితంగా భాగం కావాలనుకున్నాను. వెంకటేష్‌గారు అద్భుతమైన యాక్టర్. ఆయన కామెడీ టైమింగ్ కానీ, ఎమోషనల్ యాక్టింగ్ కానీ చాలా గొప్పగా ఉంటాయి. ఆయన్ను మ్యాచ్ చేయడం సాధ్యం కాదు. కానీ, త్రివిక్రమ్‌గారి సూచనలతో నా వంతుగా ప్రయత్నించాను. 'హిట్ 3' చిత్రంలో కొంత యాక్షన్ చేశాను. 'ఆదర్శ కుటుంబం'లోనూ కొంత యాక్షన్ చేసే అవకాశం లభించింది. ఈ సినిమాకు నేనే డబ్బింగ్ చె??పాను. హారిక అండ్ హాసినీ క్రియేషన్స్‌లో సినిమా చేయడం సంతోషాన్నిచ్చింది. 'రామాయణ' సినిమాలో సీత పాత్ర కోసం నేను ఆడిషన్ ఇచ్చాను. కానీ, సాయిపల్లవిగారు ఫైనలైజ్ అయ్యారు. ప్రస్తుతం కన్నడలో ఒక సినిమా చేస్తున్నాను. తెలుగులో మరికొన్ని సినిమాలు చర్చల దశలో ఉన్నాయి" అని తెలిపారు.

ప్రేమలో నమ్మకం కోల్పోయిన టైంలో నా జీవితంలో



విడాకులు తీసుకున్న తర్వాత సాధారణంగా సదరు భార్యభర్తలు మళ్లీ కలిసేందుకు పెద్దగా ఇష్టపడరు. ఒకవేళ ఎదురెదురువడినా గానీ ఎడమొహం పెడమొహం అన్నట్లే వ్యవహరిస్తారు. అయితే దీనికి భిన్నంగా సెలబ్రిటీలు ప్రవర్తిస్తుంటారు. విడిపోయిన తర్వాత కూడా కలుస్తుంటారు. సరేలే ఇందులో గొప్పేం ఉందనుకుంటే.. మాజీ భర్తతో పాటు ఉంటున్న ప్రేయసిని మెచ్చుకోవడం లాంటివి అరుదుగా జరుగుతుంటాయి. హీరో హృతిక్ రోషన్ విషయంలో అలాంటి సంఘటనే జరిగింది. బాలీవుడ్ నటుడు హృతిక్ రోషన్.. 13 ఏళ్ల క్రితం భార్య సుసానే ఖాన్‌కి విడాకులు ఇచ్చేశాడు. కానీ పిల్లల విషయంలో కో-పేరెంటింగ్ చేస్తున్నారు. తాజాగా తమ లవ్ లైఫ్ గురించి మాట్లాడిన సుసానే ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. విడాకుల తర్వాత ప్రేమపై నమ్మకం కోల్పోయిన టైంలో అర్స్లాన్ గోనీ తన జీవితంలోకి వచ్చాడని, అతడు అద్భుతమైన వ్యక్తి, తన హృదయాన్ని సంపూర్ణం చేశాడని సుసానే చెప్పుకొచ్చింది. ప్రస్తుతం తన జీవితం ఎంతో సంతోషంగా ఉందని, కెరీర్‌తో పాటు పిల్లలతో సమయం గడుపుతూ ప్రశాంతమైన జీవితాన్ని ఆస్వాదిస్తున్నానని సుసానే తెలిపింది. మరోవైపు తన మాజీ భర్త హృతిక్ రోషన్ ప్రేయసి సబా



ఆజాద్‌ని సుసానే పొగిడేసింది. సబా అద్భుతమైన వ్యక్తి, ఆమె హృతిక్ జీవితంలోకి రావడం సంతోషంగా ఉందని చెప్పింది. హృతిక్, సుసానే 2000లో పెళ్లి చేసుకోగా.. 2013లో విడిపోతున్నట్లు ప్రకటించారు. విడాకులు తీసుకున్నా గానీ పిల్లల పెంపకంలో కలిసి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

టాక్ షో మొదలుపెట్టేసిన చిరు.. డీటైల్స్ ఏంటి?



నటుడిగా, రాజకీయ నాయకుడిగా చిరంజీవి ఏంటనేది జనాలకు తెలుసు. మధ్యలో 'మీలో ఎవరు కోటీశ్వరుడు' షోకి హోస్టింగ్ చేసి తనదైన శైలిలో మెప్పించాడు. ఇప్పుడు మరోసారి హోస్టింగ్ చేసేందుకు సిద్ధమైపోయారు. ఎప్పటినుంచో వినిపిస్తున్న?ట్లు ఓటీటీలో చిరు టాక్ షో షూటింగ్ మొదలైంది. ఇ?ప్పుడీ విషయం సోషల్ మీడియాలో డిస్కషన్‌కి కారణమైంది. ప్రముఖ ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ కోసం ఓ షో చేయనున్నారని, ఇందులో తన జీవితానికి సంబంధించిన ఆసక్తికర సంగతులు పంచుకోనున్నారని గతంలో టాక్ వినిపించింది. ఇది నిజమా కాదా అనుకొనేలోపు.. ఇది నిజమే అని క్లారిటీ వచ్చేసింది. 'మెగావర్స్' పేరుతో ఈ టాక్ షో ఉండనుంది. బాలకృష్ణ 'అన్‌స్టాపబుల్'కి పనిచేసిన ప్రముఖ రచయిత బీవీఎస్ రవి.. చిరు టాక్ షో కోసం పనిచేయనున్నారు. హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోలో ఈ టాక్ షో షూటింగ్.. మంగళవారం మొదలవగా బ్రహ్మానందం, వెన్నెల కిశోర్, సత్య పాల్గొన్నట్లు తెలుస్తోంది. అయితే ఇది రెగ్యులర్ టాక్ షోల స్టైల్లో ఉంటుందా? లేదంటే ఏమైనా డిఫరెంట్‌గా ప్లాన్ చేశారా అనేది తెలియాల్సి ఉంది. ఇది ఎప్పుడు స్ట్రీమింగ్ అవుతుందనేది చూడాలి?

సెన్సార్ బోర్డు పోర్టల్‌లో డేటా చోరీ

ఈ--సినీ ప్రమాణ్ నుంచి స్క్రిప్టులు, కట్ ఆర్డర్ల సమాచారం బహిర్గతం

ఇంటర్నెట్ ఆర్కైవ్‌లో డిజిటల్ డేటా అప్‌లోడ్

దర్శకుడు, మా--ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా



అమరావతి: కేంద్ర చలనచిత్ర ధ్రువీకరణ బోర్డు (సీబీఎఫ్‌సీ)కు చెందిన ఈ--సినీ ప్రమాణ్ పోర్టల్ నుంచి దాదాపు 500 సినిమాలకు సంబంధించిన పత్రాలు లీకైనట్లు సినీదర్శకుడు, మా--ఏపీ వ్యవస్థాపకుడు దిలీప్‌రాజా వెల్లడించారు. విడుదలకు సిద్ధమవుతున్న సినిమాలకు సంబంధించిన కథలు, సెన్సార్ కట్స్ వివరాలు, పంపిణీ ఒప్పందాల సమాచారం బహిర్గతమముడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆయన సోమ్ముువారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ.. సెన్సార్ సర్టిఫికెట్ కోసం నిర్మాతలు సమర్పించిన స్క్రిప్టులు, బోర్డు సూచించిన కట్స్, పంపిణీదారులతో కుదుర్చుకున్న ఒప్పందాల వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కినట్లు చెప్పారు. 'లీకైన పత్రాలను గుర్తుతెలియని వ్యక్తి డిజిటల్ లైబ్రరీ ఇంటర్నెట్ ఆర్కైవ్‌లో అప్‌లోడ్ చేసినట్లు సమాచారం. మాజీ సీబీఎఫ్‌సీ చైర్మన్ ప్రసూన్‌జోషి పేరును పోలిన రష్యన్ డిస్‌ప్లే నేమ్‌తో ఈ ఫైళ్లను అందుబాటులో ఉంచినట్లు తెలుస్తోంది. సినిమా విడుదలకు ముందే కథలు, స్క్రీన్‌ప్లేలు బయటకు వస్తే వాటి సృజనాత్మక విలువ దెబ్బతినే ప్రమాదం ఉంది. కొత్త కథలను ఇతరులు అనుకరించడం లేదా దుర్వినియోగం చేయడం ద్వారా నిర్మాతలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. పంపిణీ ఒప్పందాలు, లైసెన్సింగ్ ఫీజుల వివరాలు బయటపడితే సినిమా వ్యాపార చర్చలపైనా ప్రభావం పడవచ్చు. ఈ--సినీ ప్రమాణ్ పోర్టల్ ద్వారా నిర్మాతలు ఆన్‌లైన్‌లో సెన్సార్ సర్టిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫీజుల చెల్లింపు, దరఖాస్తుల స్థితి పరిశీలన, సర్టిఫికెట్ల డౌన్‌లోడ్ వంటి సేవలు ఈ పోర్టల్‌లో అందుబాటులో ఉన్నాయి. పోర్టల్ భద్రతను సమీక్షించేందుకు సెక్యూరిటీ ఆడిట్ చేపట్టడంతోపాటు సైబర్ క్రైమ్ విభాగం, కేంద్ర ప్రభుత్వ సైబర్ భద్రతా సంస్థ సర్ట్--ఇన్‌కు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.



బ్లాక్ డ్రెస్‌లో ఆదితిరావు హైదరీ.. ఫుల్ గ్లామరస్‌గా ది రాజాసాబ్ బ్యూటీ..!

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.